బొకేలు వద్దు..దుప్పట్లు పంచండి

మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్

మెదక్ టౌన్, డిసెంబరు 30, ప్రభాతవార్త:

నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపేందుకు నా కోసం కలెక్టర్ కార్యాలయానికి వచ్చే వారు బొకేలు, పుష్ప గుచ్ఛాలు, శాలువాలు తీసుకొని రావద్దని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పిలుపు నిచ్చారు.నూతన సంవత్సరం సందర్భంగా అధికారులు, ప్రజాప్రతినిధులు,ప్రజలు బొకేలు,శాలువాలు, పుష్పగుచ్ఛాలు అందించి శుభాకాంక్షలు తెలపడం సహజమని, అయితే వాటికి బదులుగా పేద విద్యార్థులకు ఉపయోగపడేలా శీతాకాలాన్ని దృష్టిలో పెట్టుకుని చలి నుంచి రక్షణ పొందే దుప్పట్లు ఇవ్వాలని కలెక్టర్ సూచించారు. పేద విద్యార్థులకు చేదోడువాదోడుగా నిలవాలని, వాటిని త్వరలో విద్యార్థులకు పంపిణీ చేయడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు.పేద పిల్లలకు చలి నుంచి రక్షణగా , చలి కాలం దుప్పట్లు అందిచడం వలన వారి ఆరోగ్యరక్షణకు ఉపయోగపడతాయని తెలిపారు.

సేంద్రియ, సమీకృత వ్యవసాయంతో అధిక లాభాలు

-జిల్లా ఉద్యాన శాఖ అధికారి సువర్ణ

మర్కుక్, డిసెంబరు 30 (ప్రభాతవార్త):

రైతులు సాంప్రదాయ పంటలకే పరిమితం కాకుండా సేంద్రీయ, సమీకృత వ్యవసాయం వైపు దృష్టి సారించి అధిక లాభాలు పొందాలని జిల్లా ఉద్యాన శాఖ అధికారి సువర్ణ సూచించారు. మంగళవారం మండలకేంద్రమైన మర్కుక్ రైతు వేదికలో రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తక్కువ పెట్టుబడి, అధిక లాభాలు వచ్చే పంటలపై రైతులు దృష్టి సారించాలని తెలిపారు. పామాయిల్ పంట సాగు చేస్తే దాదాపు 30 సంవత్సరాల పాటు దిగుబడి పొందవచ్చని, వర్షాధారిత ప్రాంతాలకు అనువైన పంటలపై, ఆధునిక సాగు పద్ధతులపై అవగాహన కల్పించారు. ఇందులో భాగంగా రైతులకు ప్లాస్టిక్ బుట్టలు, వర్మీబెడ్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉద్యాన శాఖ అధికారులు సౌమ్య, మౌనిక, నెటాఫిమ్ ఆగ్రోనమీ నిపుణులు సుబ్బారావు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

పదిలో ఉత్తమ ఫలితాలు సాధించాలి

మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్

మెదక్ ప్రభాతవార్త ప్రతినిధి

తెలంగాణ గణిత ఫోరం మెదక్ జిల్లా ఆధ్వర్యంలో జిల్లావ్యాప్తంగా 21 మండలాలలో మండల స్థాయిలో తెలుగు, ఇంగ్లీష్, ఉర్దూ మీడియం లలో మొదటి మూడు స్థానాలలో నిలిచిన పదవ తరగతి విద్యార్థులకు జిల్లా స్థాయిలో గణిత టాలెంట్ టెస్ట్ స్థానిక సాయి బాలాజీ గార్డెన్స్ లో మంగళ వారం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ హాజరై మాట్లాడుతూ చిన్నప్పుడు నిర్వహించిన టాలెంట్ టెస్ట్ నందు అప్పటి హైదరాబాద్ కలెక్టర్ చేతుల మీదుగా గణిత టాలెంట్ టెస్ట్ నందు బహుమతి అందుకున్న విషయాన్ని గుర్తు చేస్తూ విద్యార్థులు గణితంతోపాటు అన్ని విషయాల్లో ప్రావీణ్యం సంపాదించాలని, ప్రతిభావంతులైన విద్యార్థులు తరగతిలో వెనుకబడిన విద్యార్థులకు కాన్సెప్ట్ నేర్పుకోవటంలో సహకరించాలని, విద్యార్థులు 10 వ తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించాలని మార్గదర్శనం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి విజయ, జిల్లా ఏసీజీ ఇ కరుణాకర్, జిల్లా సైన్స్ అధికారి రాజిరెడ్డి, సమగ్ర శిక్ష అధికారులు నవీన్, రాజు, మెదక్ మండల విద్యాధికారి శంకర్, హవేలీ ఘనపూర్ మండల విద్యాధికారి మధు మోహన్, టీఎంఫ్ జిల్లా అధ్యక్షులు కొండల్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి గోపాల్, కోశాధికారి నాగరాజు, ఉపాధ్యక్షులు బాలరాజు, నరసింహ రెడ్డి పాల్గొన్నారు. విజేతల కు జిల్లా కలెక్టర్ బహుమతి ప్రదానం చేశారు.

నీమ్జ్ భూములను పరిశీలించిన అదనపు కలెక్టర్



నీమ్జ్ భూములను పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్ మాధురి

న్యాల్‌కల్, డిసెంబరు 30, ప్రభాతవార్త: నీమ్జ్ భూములను మంగళ వారం అదనపు కలెక్టర్ మాధురి, నీమ్జ్ డిప్యూటీ కలెక్టర్ విశాలాక్షి, ఆర్డీఓ దేవూజాలు పరిశీలించారు. మండల పరిధిలోని న్యామతాబాద్, రేజింతల్ గ్రామాల్లో అధికారులు భూములను పరిశీలించారు. కార్యక్రమం లో తహసీల్దార్ ప్రభులు, డిప్యూటీ తహసీల్దార్ రాజిరెడ్డి, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

మున్సిపాలిటీలో వార్డులు పెంచాలి

ప్రభుత్వ ప్రత్యేక సలహాదారు నరేందర్‌రెడ్డితో మాట్లాడుతున్న నర్సా రెడ్డి

గజ్వేల్, డిసెంబరు 30 (ప్రభాతవార్త): గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీలో ప్రస్తుతం ఉన్న 20 వార్డులకు మరో 15 వార్డులను పెంచాలని కోరుతూ మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సా రెడ్డి మంగళ వారం ప్రభుత్వ ప్రత్యేక సలహాదారు నరేందర్‌రెడ్డికి వినతిపత్రం అంద జేశారు. ఈ సందర్భంగా నర్సా రెడ్డి మాట్లాడుతూ గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీలో ఆర్‌అండ్‌ఆర్ కాలనీ కలవడంతో ఒక్కో వార్డులో ఓటర్ల సంఖ్య పెరగడం జరిగిందని, కావున వార్డుల సంఖ్యను పెంచేలా ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్ళి గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీకి న్యాయం జరిగేలా చూడాలని కోరారు.

వేడుకలు ప్రశాంతంగా జరుపుకోవాలి

సంగారెడ్డి జిల్లా ఎస్పి పరితోష్ పంకజ్

సంగారెడ్డి టౌన్, డిసెంబరు 30, ప్రభాతవార్త:

నూతన సంవత్సరం వేడుకలను పురస్కరించుకుని డిసెంబరు 31న రాత్రికి జరుపుకునే వేడకలతో ప్రజలకు ఇబ్బందులు కల్గిస్తే కఠిన చర్యలు తప్పవని జిల్లా ఎస్పి పరితోష్‌పంకజ్ హెచ్చరించారు. రాత్రికి పెట్రోలింగ్ ఉంటుందని, మధ్యం సేవించి వాహనాలు తోలితే కఠిన చర్యలు తప్పవన్నారు. రోడ్డపై మధ్యం సేవించినా చర్యలు తప్పవన్నారు. రోడ్లపై కేక్ కటింగ్‌లు, బైక్ రైండింగ్‌లు తగదన్నారు.

వెంకటేశ్వరస్వామిని దర్శించుకున్న టిజిఐఐసి చైర్మన్

సదాశివపేట, డిసెంబరు 30 (ప్రభాతవార్త): కంబాలపల్లి గ్రామంలో మంగళవారం నాడు శ్రీ వెంకటేశ్వర స్వామిని టీజీఐఐసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి దర్శించుకున్నారు.ఆమె వెంట సి డి సి చైర్మన్ గడిల రాంరెడ్డి, పట్టణ మండల అధ్యక్షులు మునిపల్లి సత్యనారాయణ, చాట్ల సిద్ధన్న, కాంగ్రెస్ నాయకులు శంకర్ తదితరులు వున్నారు.



కంబాలపల్లిలో వెంకటేశ్వరస్వామిని దర్శించుకున్న నిర్మలాజగ్గారెడ్డి

కనుల పండువగా ఉత్తర వైకుంఠ ద్వార దర్శనం

స్వామి వారి పల్లకి సేవ నిర్వహిస్తున్న దృశ్యం, స్వామి దర్శనానికి బారులు తీరిన భక్తులు

సిద్ధిపేట, ప్రభాతవార్త ప్రతినిధి:

శ్రీమహావిష్ణువు ముక్కోటి ఏకాదశి ఉత్తర వైకుంఠ ద్వార దర్శనం జిల్లా కేంద్రంలోని మోహినీపుర శ్రీ వే ంకటేశ్వరస్వామి ఆలయంలో మంగళవారం అశేష భక్త జనుల మధ్య కన్నుల పండవగా సాగింది. ఈ సందర్భంగా శ్రీ వే ంకటేశ్వరాలయాన్ని రకారకాల పుష్పాలతో అంగరంగ వైభవంగా అలంకరించారు. ఉదయం 4.30 గంటల నుంచి ఉత్తర ద్వార దర్శ నం ప్రారంభించారు. అప్పటికే ఆలయ అవరణలో వేలాది భక్తులు బారులు తీరారు. పట్టణంతో పాటు చుట్టూ పక్కల ప్రాంతల భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి స్వామివారిని దర్శించుకోవడానికి వచ్చారు. స్వామి వారి దివ్య దర్శనానికి కొన్ని గంటల సమయం పట్టింది. భక్తుల సౌకర్యార్థం ఆలయకమిటీ ఆధ్వర్యంలో పలు ఏర్పాట్లు చేశారు. వేల సంఖ్యలో భక్తులు వైకుంఠ ద్వారం ద్వారా ఉత్సవ మూర్తులను దర్శనం చేసుకున్నారు. ఈ సందర్భంగా స్వామి ఉత్సవవిగ్రహాలను ఊరేగింపు నిర్వహించారు. అనంతరం భక్తులు ఉత్తర వైకుంఠ ద్వారం ద్వారా శ్రీవారిని, అమ్మవారిని, గోదావేవిని దర్శించుకున్నారు. ఆలయ ప్రాంగణం ఏడుకొండల వాడవెంకటరమణ గోవిందా..గోవిందా నామస్మరణ తో మార్మోగింది.

జిల్లా కలెక్టర్ కె.హైమావతి, ఆర్డీఓ సదానందం, ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, పట్టణ ప్రముఖులు, అయప్ప స్వాములు స్వామివారిని సందర్శించుకున్నారు. ఆవాంఛనీయ సంఘటనలు జరుగకుండా ఎసిపి రవీందర్‌రెడ్డి ఆధ్వర్యంలో సిఐలు వాసుదేవరావు, ఉపేందర్, ఎస్.ఐ.లు బందో బస్తు నిర్వహించారు.

ఉద్యోగుల సమస్యలు పరిష్కరిస్తాం..హెల్త్‌కార్డులు అందిస్తాం

వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహా

ఎస్‌టియు డైరీని ఆవిష్కరిస్తున్న మంత్రి దామోదర్ రాజనర్సింహా

సంగారెడ్డి టౌన్, డిసెంబరు 30, ప్రభాతవార్త:

ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలను పరిష్కరిస్తామని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సి దామోదర్ రాజనర్సింహా అన్నారు. మంగళవారం స్టేట్ టీచర్స్ యూనియన్ తెలంగాణ స్టేట్ 2026 నూతన సంవత్సరం డైరీని తన క్యాంప్ కార్యాలయంలో మంత్రి ఆవిష్కరించి ప్రసంగించారు. 80 సంవత్సరాల క్రితం ఉపాధ్యాయ హక్కుల కోసం పురుడు పోసుకున్న ఉపాధ్యాయ సంఘం ఎస్‌టియు అని మంత్రి గుర్తు చేశారు. ఎస్‌టియుఉ రాష్ట్ర ఆర్థిక కార్యదర్శి సయ్యద్‌సాబేర్ అలీ ఉద్యోగులకు హెల్ కార్డులు తరగా ఇప్పించాలని వినతి చేయగా త్వరలోనే హెల్త్ కార్డులు అందేలా చేస్తామన్నారు. 10వ తరగతి ఫలితాలు గత మూడు సంవత్సరాలుగా జిల్లా రాష్ట్రంలో తృతీయ స్థానాన్ని కైవశం చేసుకునేలా చేసిందని మంత్రి కొనియాడారు. విద్యార్థులకు నైతిక విలువలతో కూడిన విద్యను అందించేందుకు ఉపాధ్యాయులు తమ వంతు కృషి సల్పాలన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు రమేష్ కుమార్, రాష్ట్ర కార్యదర్శి ప్రభాకర్‌రెడ్డి, జిల్లా ఆర్థిక కార్యదర్శి రమణకుమార్, జిల్లా ఉపాధ్యక్షులు రాజ్‌కుమార్, జిల్లా అదనపు ప్రధాన కార్యదర్శి శివశంకర్ రాథోడ్, సంగారెడ్డి, పటాన్‌చెరు, రామచంద్రాపురం, నిజాంపేట్, నారాయణఖేడ్, నాగల్‌గిద్ద మండలాల అధ్యక్ష, కార్యదర్శులు అంజద్ అలీ, సుందర్‌రావు, షరీఫ్, ప్రకాష్, విజయ్‌కుమార్, మాణిక్యం, టి విజయ్‌కుమార్, అనిల్‌కుమార్ గౌడ్, పండరి తదితరులు పాల్గొన్నారు.

సర్పంచ్‌లను సన్మానించిన మంత్రి వాకిటి శ్రీహరి

హత్నూర డిసెంబర్ 30 ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ బొర్ర జ్ఞానేశ్వర్ ఆధ్వర్యంలో మంగళవారం నూతనంగా ఎన్నికైన ముదిరాజ్ సర్పంచ్‌లకు హైదరాబాద్‌లోని రవీంద్ర భారతి వేదికగా సన్మాన కార్యక్రమం నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో హత్నూర మండలం లింగాపూర్, కొన్యాల గోవింద్ రాజ్‌పల్లి సాధుల్ నగర్, కాసాల, మంగాపూర్ గ్రామల సర్పంచ్ లు,చార్ల మణిదీప్, కర్రె లక్షి ్మ, సుజాత, రాజు, రమేష్, వెంకటేశంలను మంత్రి వాకిటి శ్రీహరి శాలువా, పుష్పగుచ్ఛం అందజేసి ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మల్కాజ్గిరి ఎంపీ ఇటేలా రాజేందర్ , శాసనమండలి ఉప చైర్మన్ బండ ప్రకాష్ ముఖ్య అతిథులుగా పాల్గొని, నూతనంగా ఎన్నికైన సర్పంచ్‌లకు అభినందనలు తెలియజేస్తూ ప్రజాసేవలో మరింత ముందుకు సాగాలని ఆకాంక్షి ంచారు.

సర్పంచులను సన్మానిస్తున్న మంత్రి వాకిటి శ్రీహరి

పల్లకి సేవలో పాల్గొన్న మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మా దేవేందర్ రెడ్డి

ఘనంగా వైకుంఠ ఏకాదశి

వెంకటేశ్వరా స్వామిని దర్శించుకున్న మాజీ డిప్యూటీ స్పీకర్

మెదక్, ప్రభాతవార్త ప్రతినిధి

వేంకటేశ్వరస్వామి కృపతో ప్రజలు సుభిక్షంగా ఉండాలని మాజీ డిప్యూటీ స్పీకర్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు పద్మాదేవేందర్‌రెడ్డి అన్నారు. వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని మంగళవారం మెదక్‌లోని శ్రీవేంకటేశ్వర స్వామి, కోదండ రామాయలయంలో ఉత్తర ద్వారంగుండా స్వామివారిని దర్శిం చుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం స్వామివారి పల్లకి సేవలో పాల్గొని పల్లకి మోశారు. ఈ సందర్భంగా పద్మాదేవేందర్ రెడ్డి మాట్లాడుతూ.. వైకుంఠ ఏకాదశి సందర్భంగా ఉత్తర ద్వారం గుండా స్వామివారిని దర్శించు కోవడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ కోదండ రామాలయం,వెంకటేశ్వర ఆలయ కమిటీ అధ్యక్షులు బండ. నరేందర్,కంచి మధుసూదన్,మెదక్ మార్కెట్ మాజీ చైర్మన్ కృష్ణ రెడ్డి,మాజీ కౌన్సిలర్ లు ఆర్కె శ్రీనివాస్, వంజరి. జయరాజ్ ,మాయ. మల్లేశం, నాయకులు లింగారెడ్డి, మహిపాల్ రెడ్డి ,మోహన్ నాయక్,శీను నాయక్ ,రంజిత్, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

రిజర్వాయర్లను నిర్లక్ష్యం చేస్తున్న కాంగ్రెస్ సర్కార్

కాలువల నిర్మాణం చేపట్టడానికి, భూసేకరణకు రూ.30 కోట్లు కేటాయించాలి మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డికి లేఖ రాసిన హరీష్‌రావు

సిద్ధిపేట, ప్రభాతవార్త ప్రతినిధి:

కాళేశ్వరం ఎత్తిపోతల ప్రాజెక్టులో భాగంగా నిర్మిం చిన అన్నపూర్ణ, రంగనాయకసాగర్, శ్రీకొమురవెల్లి మల్లన్నసాగర్, కొండపోచమ్మ సాగర్ రిజర్వాయర్లపై కాంగ్రెస్ సర్కారు గత రెండేళ్ల నుంచి పూర్తిగా నిర్ల క్ష్యం చేస్తుందని మాజీ మంత్రి, ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు మంగళవారం రాష్ట్ర నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డికి లేఖ రాశారు. 2020 నుంచి 2023 వరకు ఆయా రిజర్వాయర్ల ద్వారా ప్రధాన, డిస్ట్రిబ్యూటరీ కాలువలు పూర్తి చేసి జిల్లాలో సూరు లక్ష ఎకరాల కొత్త ఆయకట్టు సృష్టించుకోవ డం జరిగిందన్నారు. ప్రతి యాసంగిలో కాలువల ద్వారా చెరువులు, కుంటలు, వాగులు, చెక్ డ్యాంలు ద్వారా నేరుగా ఆయకట్టు ద్వారా నీళ్లు అందించి రైతులకు ఎంతో మేలు చేశామని లేఖలో గుర్తు చేశారు. 2023 తర్వాత కాంగ్రెస్ అధికారంలోకి రాగానే రిజర్వాయర్లను పూర్తిగా నిర్లక్ష్యానికి గురి చేస్తున్నారని ఒక్క రూపాయి కేటాయించలేదని వాపోయారు. మైనర్, సబ్ మైనర్ కాలువల నిర్మా ణానికి భూసేకరణ చేపట్టాల్సి ఉందని ఈ విషయం లో పలుమార్లు లేఖల రూపంలో ఫోన్ ద్వారా వ్యక్తి గతంగా కలిసి వివరించానని లేఖలో పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ నినాదం ప్రకారం తక్కువ ఖర్చు తో ఎక్కువ సాగు అనే మీ మాట ఉత్తదేనా ఉత్తమ్ కుమార్‌రెడ్డి అని ప్రశ్నించారు. అంతగిరి అన్నపూర్ణ రిజర్వాయర్ ప్యాకేజ్-10 సంబంధించి రూ.15 కోట్లు రంగనాయకసాగర్ రూ.15 కోట్లు కేటాయిం చాలని కోరారు. రూ.30 కోట్లతో భూసేకరణ పూర్తయితే అదనంగా లక్ష ఎకరాల కొత్త ఆయకట్టు పెరుగుతుందన్నారు. వెంటనే కాలువల నిర్మాణానికి



మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డికి లేఖ రాస్తున్న హరీష్‌రావు

రూ.30 కోట్ల నిధులు మంజూరు చేయాలని రైతుల పక్షాన లేఖలో ఉత్తమ్‌కుమార్‌రెడ్డికి విన్నవించారు.

మాట్లాడుతున్న డిఎస్‌పి వెంకట్‌రెడ్డి

ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య : డిఎస్‌పి

మనూర్, డిసెంబరు 30, ప్రభాతవార్త: ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్యను అందుకోగలుగుతారని డిఎస్‌పి వెంకట్‌రెడ్డి అన్నారు. మంగళవారం ఎల్లోయిలోని పాఠశాలలో నూతన సంవత్సరం క్యాలెండర్ ఆవిష్కరణ, గ్రంథాయలం ప్రారంభోత్సవ కార్యక్రమాలకు డిఎస్‌పి వెంకట్‌రెడ్డి హాజరై విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. ప్రభుత్వ పాఠశాలల్లో శిక్షణ పొందిన ఉపాధ్యాయులు విద్యా బోధన చేస్తారన్నారు. విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, ఉచిత భోజనం అందచేయడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో ఎస్ఐ కోటేశ్వరరావు, మండల విద్యాధికారి శెట్కార్ రాజశేఖర్, గ్రామ సర్పంచ్ శివాజీరావు పాటిల్, ఉపాధ్యాయులు రాజు, విఠల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఇంట్లో చోరీకి యత్నం

బయట నుంచి తాళం వేసి పోలీసులకు పట్టించిన గ్రామస్తులు

సదాశివపేట, డిసెంబరు 30 (ప్రభాతవార్త): చోరీ చేయడానికి వచ్చిన వ్యక్తులను గ్రామస్తులు పట్టుకుని పోలీసులకు అప్పగించిన సంఘటన సదాశివపేట మండలం అరూర్‌లో జరిగింది. సోమవారం రాత్రి 1 గంట ప్రాంతంలో అరూర్‌కు చెందిన భరత్‌కుమార్ ఇంట్లోకి ఇద్దరు దొంగలు ప్రవేశించి చోరీకి పాల్పడుతుండగా ఇంటి యజమాని సీసీ టీవీలో గమనించి గ్రామస్తులకు ఫోన్‌చేసి తెలిపాడు. గ్రామస్తులు భరత్‌కుమార్ ఇంటికి చేరుకొని బయట నుంచి తాళం వేసి పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు గ్రామనికి చేరుకొని దొంగలను పట్టుకుని పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. నేరస్తులు కామారెడ్డికి చెందిన భోకే మెహన్, జనగాం జిల్లా రఘునాథ్‌పల్లి మండలం గోవర్ధనగిరి గ్రామానికి చెందిన చేకూరు విష్ణువర్ధన్‌గా గుర్తించారు. వీరు గతంలో కామారెడ్డి, హయత్‌నగర్, జవహర్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో 8 కేసులలో నేరస్తులుగా ఉన్నట్టు పోలీసులు తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో వాహనదారుడి మృతి

కంది, డిసెంబరు 30, ప్రభాతవార్త: వాహనం అదుపుతప్పితో, గుర్తు తెలియని వాహనం ఢీకొందో తెలియదు కాని వాహన చోదకుడు రోడ్డు ప్రమాదానికి గురై మృతి చెందిన సంఘటన మండల పరిధిలో మంగళవారం చోటు చేసుకుంది. ఇందుకు సంబంధించి పోలీసుల కథనం ప్రకారం... ఇస్నాపూర్ గ్రామానికి చెందిన బగ్గు రామారావు (40) మండల కేంద్రమైన కంది నుంచి శంకర్‌పల్లి వైపు వెళుతున్న క్రమంలో ప్రమాదానికి గురై తిరిగిరాని లోకాలకు చేరిపోయాడు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

స్కూటీని ఢీకొన్న స్కూల్ బస్సు..యువతి మృతి

రామచంద్రాపురం, డిసెంబరు 30, ప్రభాతవార్త: స్కూటీని పాఠశాల బస్సు ఢీకొన్న సంఘటనలో యువతి మృతి చెందిన సంఘటన రామ చంద్రాపుం పోలీసు ఠాణా పరిధిలో మంగళవారం జరిగింది. పోలీసుల కథనం ప్రకారం... పటాన్‌చెరు మండలం నదిగామ గ్రామానికి చెందిన నికిత(27) డ్యాటీ క్లినిక్ ల్యాబ్‌లో పని చేస్తోంది, రోజు మాదిరిగా మంగళ వారం ఉదయం ఆక్తివా స్కూటీ (టిఎస్ 12 ఈవై 4953)పై వెళుతున్న క్రమంలో రామచంద్రాపురం పరిధిలోని ఇక్రిశాట్ వద్ద ఎస్‌బిఐ బ్యాంక్ సమీపంలో శ్రీ చైతన్య కళాశాల బస్సు(టిఎస్ 08 యూజే 7961) ఢీకొనడంతో యువతికి బలమైన గాయాలు కావడంతో సంఘటన స్థలంలోనే యువతి తిరిగిరాని లోకాలకు చేరిపోయిందన్నారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

భూ తగాదాలతో తమ్ముడి హత్య...

పాపన్నపేట, డిసెంబరు 30, ప్రభాతవార్త : భూమి రిజిస్ట్రేషన్ చేసి ఇవ్వాలని అడిగినందుకు తమ్ముడని చూడకుండా కత్తితో హత్య చేసిన సంఘటన మండల పరిధిలోని బాచారం గ్రామంలో సోమవారం రాత్రి చోటు చేసుకుంది. స్థానికులు, పోలీసుల సమాచారం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. బాచారం గ్రామానికి చెందిన చాకలి ఆశయ్య, దశరథ్‌లు ఇరువురు అన్నదమ్ములు కాగా తమ్ముడు దశరథ్ (37) డబుల్ బెడ్ రూం ఇళ్లలో నివాసం ఉంటుండగా అన్న ఆశయ్య గ్రామంలో ఉంటూన్నాడు అయితే గత ఆరు నెలల క్రితం ఆశయ్య తమ్ముడు దశరథ్ కు వ్యవసాయ భూమి విక్రయించగా రిజిస్ట్రేషన్ చేయక పోవడంతో సోమవారం రాత్రి సమయం లో మృతుడు అన్న ఆశయ్య కు చరవాణిలో భూమి రిజిస్ట్రేషన్ చేసి ఇవ్వాలని కోరడంతో. మాట మాట పెరగడంతో ఇంటికి వస్తానని చెప్పడంతో అన్న కత్తి చేతబూని ఎదురుగా వస్తున్న మృతుడి పై కత్తితో పొడవడంతో రక్తం మడుగులో పడటాన్నీ గమనించిన మృతుడి కుమారుడు అడ్డుకో పొగ మృతుడి కుమారుడు సంగమేశ్వర్‌కు గాయాలు అయ్యాయి. ఈ విషయం చేయిదాటుతుందనీ గమనించిన స్థానికులు వెంటనే పాపన్న పేట పోలీసులకు సమాచారం అందివ్వడంతో సమాచారం అందుకున్న పాపన్నపేట పోలీసులు హుటాహుటిన సంఘ టన స్థలానికి చేరుకుని పరిశీలించగా ఆశయ్య కు సైతం గాయాలను గుర్తించి ఆశయ్య ను ఆసుపత్రికి తరలించి. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా గస్తీ ఏర్పాటు చేసి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. కాగా మృతుడికి భార్య సుశీల, ఇరువురు కుమారులు ఒక కుమార్తె ఉన్నారు.

హత్యాయత్నానికి పాల్పడిన నిందితుడికి

ఏడేళ్ల జైలుశిక్ష.. రూ. 5 వేల జరిమానా

నర్సాపూర్, డిసెంబరు 30, ప్రభాతవార్త: హత్యయత్నానికి పాల్పడిన నిందితుడికి మంగళవారం మెదక్ జిల్లా న్యాయస్థానం 7 సంవత్సరాల కఠిన కారాగార శిక్షతోపాటు రూ. 5000 జరిమానా విధిస్తూ జిల్లా కోర్టు తీర్పునిచ్చింది... వివరాల్లోకి వెళ్తే నర్సాపూర్ మండలం చిన్నచింతకుంట గ్రామానికి చెందిన వడ్ల నాగరాజు హత్య ప్రయత్నానికి ప్రయత్నించాడు ఈ మేరకు నర్సాపూర్ పోలీస్ స్టేషన్లో సెక్షన్ 109 బిఎన్ఎస్ కేసు నమోదు చేశారు. ఈ కేసు మెదక్ ప్రధమ అదనపు జిల్లా అండ్ సెషన్స్ జడ్జి ఆర్ఎం శుభావల్లి కేసుకు సంబంధించిన పూర్వాపరాలు విచారిం చారు. అనంతరం నిందితుడిపై హత్యాయత్నం ఋజువైనందున 7 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష , ఐదువేల రూపాయలు జరిమానా శిక్ష విధిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు ఈ కేసులో ప్రభుత్వం తరపున అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ టి వెంకటేశం వాదనలు వినిపించారు ఈ మేరకు ప్రజల భద్రతకు భంగం కలిగించే నేరాలపై కఠిన చర్యలు కొనసాగుతాయని నర్సాపూర్ పోలీస్ శాఖ స్పష్టం చేసింది.

గుర్తు తెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి

చౌటకూరు, డిసెంబరు 30, ప్రభాతవార్త: జాతీయ రహదారిపై రోడ్డు దాటుతుండగా గుర్తు తెలియని వాహనం ఢీకొనగా వ్యక్తి మృతి చెందిన సంఘటన మంగళవారం రాత్రికి మండల పరిధిలోని శివంపేట గ్రామ సమీపంలో చోటు చేసుకుంది. ఎస్ఐ విశ్వజన కథనం ప్రకారం... అందోల్ మండలం అల్యాయిపేట గ్రామానికి చెందిన మురళిగౌడ్ (35) శివంపేట గ్రామ శివారులోని హెచ్‌పి పెట్రోల్ పంప్ వద్ద రోడ్డు దాటుతుండగా అటుగా వచ్చిన గుర్తు తెలియని వాహనం ఢీకొనడంతో మురళిగౌడ్ అక్కడికి అక్కడే మృతి చెందాడన్నారు. మృతదేహాన్ని పోస్టు మార్టం నిమిత్తం సంగారెడ్డిలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ విశ్వజన్ పేర్కొన్నారు.

భక్తిశ్రద్ధలతో ముక్కోటి ఏకాదశి పూజలు

వైకుంఠ ఏకాదశి నేపథ్యంలో నగరంలోని ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. ఉత్తర ద్వార దర్శనం కోసం భక్తులు వేకువజాము నుంచే బారులు తీరారు. ప్రధాన ఆలయాల వద్ద కిలోమీటర్ల మేర భక్తులు క్యూ లైన్‌లలో బారులు తీరారు.

శ్రీనగర్‌కాలనీ వెంకటేశ్వరస్వామి ఆలయంలో స్వామి వారి సేవలో భక్తులు

జూబ్లీహిల్స్ టిటిడి దేవాలయం ఉత్తర ద్వారం వద్ద బారులు తీరిన భక్తులు

వైకుంఠ ఏకాదశిన్ని పురస్కరించుకుని ఆలయంలో పూజలు చేసిన కార్పొరేటర్ రాకేష్‌జైస్వాల్

పాండురంగ విఠలేశ్వర స్వామి దేవాలయంలో పూజలు చేస్తున్న కార్పొరేటర్ కొంతం దీపిక తదితరులు

పెరుమాల్ దేవాలయంలో పూజలు చేస్తున్న ముప్పిడి మధుకర్

శ్రీ వివేకానంద్‌నగర్‌లోని వెంకటేశ్వర స్వామి ఆలయంలో వైకుంఠ ఏకాదశి సందర్భంగా పూజల్లో పాల్గొన్న అల్లాపూర్ సీఐ వెంకట్‌రెడ్డి దంపతులు

ముక్కోటి ఏకాదశి నందర్భంగా స్వామివారి సేవలో బండి రమేష్

గుడిమల్కాపూర్ విశ్వేశ్వర్‌నగర్‌లోని రామాలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజల్లో పాల్గొన్న బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు దేవర శ్రీనివాస్

కార్వాన్ రామ్‌సింగ్‌పుర శ్రీబాలాజీ దేవాలయంలో ప్రత్యేక పూజల్లో పాల్గొన్న ఠాకూర్ జీవన్ సింగ్.

ముక్కోటి ఏకాదశి నందర్భంగా రంగనాథ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజల్లో పాల్గొన్న మండలి జై రాజ్.

వైకుంఠ ఏకాదశి ని పురస్కరించుకుని సికింద్రాబాద్ లోని నామాల గుండు లో గల శ్రీ కల్యాణ వెంకటేశ్వర స్వామివారిని దర్శించుకున్న ఎమ్మెల్యే పద్మారావుగౌడ్



గంధంగూడలోని జ్ఞాన వేంకటేశ్వర స్వామి ఆలయంలో వైకుఠ ఏకాదశి వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్.

హైదర్‌షాకోట్‌లోని నర్సిహ్మస్వామి ఆలయంలో వైకుంఠ ఏకాది వేడుకల్లో పాల్గొన్న కాంగ్రెస్ సీనియర్ నేత పి.కృష్ణారెడ్డి, నార్సింగి మార్కెట్ కమిటీ డైరక్టర్ తలారి ప్రేమ్ కుమార్ దంపతుల దృశ్యం.

ముక్కోటి ఏకాదశి సందర్భంగా పాతబస్తీలోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో పూజలు నిర్వహిస్తున్న ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్

శ్రీవారిని దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి, ఇతర బీజేపీ నేతలు.



వైకుంఠ ఏకాదశి వేడుకల నందర్భంగా ఉప్పర్ పల్లి శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయంలో ఆలయ ధర్మకర్త టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు సామ భూపాల్ రెడ్డి, యమున రెడ్డి ,కుమారుడు తేజ్ పాల్ రెడ్డి, కోడలు అఖిల, మనవరాండ్లు నైనిక రెడ్డి, త్రిద రెడ్డి లు ప్రత్యేక పూజలు చేస్తున్న దృశ్యం

వైభవంగా అయ్యప్పస్వామి మహాపడిపూజ

అయ్యప్ప స్వామి వడిపూజలో పాల్గొన్న రాజ్యసభ సభ్యులు డాక్టర్ కే.లక్ష్మణ్

ముషీరాబాద్, డిసెంబర్ 30, ప్రభాతవార్త: ముషీరాబాద్ నియోజకవర్గం గాంధీనగర్ డివిజన్ కార్పొరేటర్ ఏ.పావని వినయ్‌కుమార్ ఆధ్వర్యంలో అయ్యప్పస్వామి మహాపడిపూజ అంగరంగ వైభవంగా జరిగింది. సోమవారం రాత్రి భోలక్‌పూర్ డివిజన్‌లోని శ్రీనివాస గ్రౌండ్స్(ఫుంటసాల గ్రౌండ్స్)లో నిర్వహించిన ఈ పూజా కార్యక్రమంకు హర్యానా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ, బీజేపీ ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షులు రాజ్యసభ సభ్యులు డాక్టర్ కే.లక్ష్మణ్, కాంగ్రెస్ మాజీ ఎంపీ అంజన్‌కుమార్ యాదవ్, మాజీ మంత్రి కృష్ణయాదవ్, బీజేపీ మహంకాళి జిల్లా అధ్యక్షులు భరత్‌గౌడ్, ప్రధాన కార్యదర్శి రమేష్‌రాం, బీఆర్ఎస్ సీనియర్ నేత ఎం.ఎన్. శ్రీనివాస్‌రావు, బీఆర్ఎస్ యువనేత ముఠా జైసింహ, గౌలిపుర కార్పొరేటర్ ఆలె భాగ్యలక్ష్మి భాస్కర్, నల్లకుంట కార్పొరేటర్ వై.అమృత, కవాడిగూడ కార్పొరేటర్ రచనశ్రీ తదితరులు పాల్గొన్నారు. పూజ నిర్వాహకులు, బీజేపీ సికింద్రాబాద్ పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ ఏ.వినయ్‌కుమార్ దంపతులు అతిథులను ఆత్మీయంగా సత్కరించి, తీర్థ ప్రసాదాలు అందచేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక బీజేపీ, బీఆర్ఎస్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

భక్తులతో పోటెత్తిన రాజేంద్రనగర్ హరిహర క్షేత్రం

హరిహర క్షేత్రంలో శ్రీవారి భక్తులకు పాలు పంపిణీ చేస్తున్న శ్రీనివాస్‌గౌడ్, వేముల రామకృష్ణ

హైదరాబాద్, డిసెంబరు 30 ప్రభాతవార్త:

ముక్కోటి ఏకాదశి సందర్భంగా రాజేంద్రనగర్‌లోని హరిహర క్షేత్రం వేలాది మంది భక్తులు పోటెత్తారు. దేవాలయం ప్రాంగణం గోవింద నామస్మరణలతో దద్దరిల్లింది. ఉదయం నుంచి రాత్రి వరకు వేలాది మంది భక్తులు శ్రీవారిని దర్శించుకున్నారు. శ్రీవారి సేవలో రాష్ట్ర మాజీ మంత్రి వి.శ్రీనివాస్‌గౌడ్, ఎసిపి శ్రీనివాస్, డిప్యూటి కమిషనర్ సురేందర్‌రెడ్డి, ముత్తు యాదవ్ తదితరులు పాల్గొనగా తెలంగాణ విద్యార్థి జెఏసి చైర్మన్ వేముల రామకృష్ణ భక్తులకు బాదం పాలును పంపిణి చేశారు.

నూతన సినిమాని ప్రారంభించిన ముమ్మారెడ్డి ప్రేమ్‌కుమార్..

క్లాప్ కొట్టి సినిమాను ప్రారంభిస్తున్న ముమ్మారెడ్డి ప్రేమ కుమార్

కెపిహెచ్‌బి కాలనీ, డిసెంబర్ 30, ప్రభాతవార్త :

కూకట్‌పల్లిలోని గోపాల్ నగర్‌లో అనన్య క్రియేషన్ వారి భద్రం సి-కేర్‌ఫుల్ బ్రదర్ అనే నూతన సినిమా సూటింగ్‌ని మంగళవారం కూకట్‌పల్లి జనసేన పార్టీ ఇంచార్జ్ ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ క్లాప్ కొట్టి ప్రారంభించారు. ఈ సినిమాలో హీరోగా నటిస్తున జనసైనికుడు నరేష్ రాయల్‌ని, దర్శకుడు జక్కన్నని, సినీ బృందాన్ని అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ప్రేమ కుమార్ మాట్లాడుతూ యువకులు ప్రభుత్వ ఉద్యోగాలపై ఆశ పెట్టుకోకుండా అందరూ కలసి స్వయం ఉపాధిగా నిర్మించిన సందేశాభిముఖీ చిత్రాలను ప్రజలు ఆదరించాలని కోరుకుంటు ఈ సినిమాలో జనసైనికుడు హీరోగా నరేష్ రాయల్ నటించడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. ఈ సినిమా ప్రారంభోత్సవ కార్యక్రమంలో జనసేన నాయకులు కొల్లా శంకర్, కలిగినీడి ప్రసాద్, పులగం సుబ్బు తదితరులు పాల్గొన్నారు.

అయ్యప్ప దేవాలయంలో ఘనంగా 34వ వార్షికోత్సవ వేడుకలు

అయ్యప్ప స్వామి పూజలో పాల్గొన్న వడ్డేపల్లి యామిని దంపతులు

కెపిహెచ్‌బి కాలనీ, డిసెంబర్ 30, ప్రభాతవార్త :

కూకట్‌పల్లి వివేకానంద నగర్ కాలనీలోని శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయంలో 34వ వార్షికోత్సవ మండల పూజల సందర్భంగా 5వ రోజు ప్రత్యేక పూజా కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో అత్యంత ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ వడ్డేపల్లి రాజేశ్వరరావు, యామిని దంపతులచే లక్ష్మీ గణపతి ఆలయంలో నవకలశ స్థాపన అభిషేకము తదితర కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అనంతరం సాయిబాబా స్వామి, సుబ్రహ్మణ్య స్వామి, దత్తాత్రేయ స్వామి, అభ్యంజనేయ స్వామి ఆలయాలలో ప్రత్యేక అభిషేకాలు నిర్వహించగా అయ్యప్ప స్వామి వారికి 108 కలశాలతో అష్టోత్తర కలశాభిషేకము వేదమంత్రోచ్చారణల మధ్య వైభవంగా జరిగింది. ఈ పూజా కార్యక్రమాలలో కాలనీవాసులు, ఆలయ పరిసర ప్రాంతాల ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపాకటాక్షాలకు పాత్రులయ్యారు. అలాగే సాయంత్రం స్వామివారిని ఏనుగు అంబారీపై కూకట్‌పల్లి పురవీధుల గుండా ఊరేగింపుగా తీసుకువెళ్లగా పెద్ద సంఖ్యలో భక్తులందరూ పాల్గొని కార్యక్రమాన్ని వీక్షి ంచారు.

లక్ష్మీ నారాయణ స్వామి దేవాలయంలో మర్రి పూజలు

బేగంపేట డిసెంబరు 30,ప్రభాతవార్త

స్వామి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని ,సుఖ సంతోషాలతో ఉండాలని మాజీ మంత్రి,బీజేపీ సీనియర్ నాయకులు మర్రి శశిధరరెడ్డి అన్నారు.వైకుంఠ ఏకాదశి పర్వదినోత్సవాన్ని పురస్కరించుకొని జనరల్ బజార్‌లోని శ్రీ లక్ష్మీ నారాయణ స్వామి దేవస్థానంలో మర్రి ప్రత్యేక పూజలు చేసారు.ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు సందీప్‌వర్మ, సి.కె.నర్సింగరావు,వజనాల దయానందరావు,ఆకుల రమేష్ కుమార్, ఆకుల ప్రతాప్,మనోహర్,చంద్రపాల్,సి.ఎన్.శ్రవణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఆస్తికోసం మహిళను హత్య చేసిన నిందితుల అరెస్టు

వైకుంఠ ఏకాదశి పర్వదినం సందర్భంగా లక్ష్మీవెన్నకేశవస్వామి దేవాలయంలో స్వామి వార్లను దర్శించుకున్న ఏసీపీ చంద్రశేఖర్, ఇన్‌స్పెక్టర్ ప్రసాద్‌వర్మలను సన్మానిస్తున్న ఆలయ మాజీ చైర్మన్ మహేష్ గౌడ్

నాచారం, డిసెంబర్ 30 ప్రభాతవార్త :

నాచారం పోలీస్ స్టేషన్ పరిధిలో అదృష్యమైన వృద్ధురాలి హత్యకేసును నాచారం పోలీసులు చేదించారు. ఇంట్లో అద్దెకు ఉండే ఓ వ్యక్తి పథకం ప్రకారం ఆమెను ఆస్తికోసం హత్యచేసి ఆపై మృత దేహాన్ని తన స్నేహితులతో కలిసి గోదావరి నదిలో పడవేశారు. ఈ ధారుణ హత్యకు సంబందించి నాచారం పోలీసుల కథనం ప్రకారం. మల్లాపూర్‌లో బాబానగర్ బస్తీలో సూరెడ్డి సుజాత రెడ్డి(65) తన కుమారులు, భర్త మరణించడంతో ఇంట్లో ఒంటరిగానే ఉంటుంది. ఆమె ఇంట్లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన మద్దు అంజి బాబు అలియాస్ అంజి (33) అద్దెకు ఉంటూ క్యాబ్ డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. ఒంటరిగా ఉండే సుజాతా ఆస్తి, బంగారంపై అతను కన్నువేశాడు. ఈ ప్రకమంలో తాను వేసుకున్న పథకం ప్రకారం ఈ నెల 19న ఆస్తి కోసం ఇంటి యజమానురాలైన సూరెడ్డి సుజాతను ఎవరు లేని సమయంలో ఆమె గొంతు నులిమి హత్య చేశాడు. అనంతరం ఆమె బంగారు ఆభరణాలను దొంగిలించాడు. మృత దేహాన్ని ఇంట్లోనే ఉంచి తాళం వేశాడు. అనంతరం తన సహచరులైన దుర్గా రావు, యువరాజ్‌లకు ఫోన్ ద్వార సమాచారం ఇచ్చాడు. దీంతో వారు ఒ కారును అద్దెకు తీసుకొని తిరిగినగరానికి చేరుకొని వారి సహాయంతో మృతదేహాన్ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం, కోనసీమ జిల్లా పరిధిలోకి తీసుకెళ్లారు. అక్కడ ఉన్న గోదావరి నదిలో పడేశారు.ఇదిలా ఉండగా మొయినా బాద్‌లో ఉంటున్న మృతురాలి సోదరి సువర్ణ ఈనెల 24న ఆమె ఇంటికి వచ్చి చూడగా సుజాత కనిపించలేదు. దీంతో ఆమె అనుమానంతో పోలీసులకు ఫిర్యాదు చేసింది. దీంతో పోలీసులు మొదట మిస్సింగ్ కేసుగా ఫిర్యాదు స్వీకరించిన పోలీసులు విశ్వసనీయ సమాచారం మేరకు నిందితులను పొదులాడ జంక్షన్, రాజోల్ మండలం, కోనసీమ జిల్లాలో పట్టుకున్నారు. దొంగిలించిన 4 బంగారు గాజులు, 1 బంగారు గొలుసు, 2 చెవి దిద్దులు, నేరానికి ఉపయోగించిన సెల్ ఫోన్ల ను, ఇతర ఆధారాలను స్వాధీనం చేసుకున్నారు. నిందితులు స్వచ్ఛందంగా వారు చేసిన నేరాన్ని ఒప్పుకున్నారు. కమిషనర్ ఆఫ్ పోలీస్ సుధీర్ బాబు, ఐపీఎస్ పర్యవేక్షణలో, మల్కాజ్‌గిరి జోన్ డీసీపీ సిహెచ్. శిధర్, మల్కాజ్‌గిరి డివిజన్ ఏసీపీ చక్రపాణి సూచనలతో, నాచారం పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ ధనుంజయ వారి సిబ్బందిని సమన్వయం చేసి , అతి తక్కువ సమయంలో ఈ కేసును విజయవంతంగా చేదించారు.

మహిళను హత్య చేసిన నిందితులను అరెస్టు చేసిన పోలీసులు

కారు డోరు తీయడంతో వాహనదారుడికి తీవ్ర గాయాలు

జూబ్లీహిల్స్, డిసెంబరు 30, ప్రభాతవార్తః

అకాస్మత్తుగా కారు డోరు తీయడంతో వెనుక వచ్చిన వాహనదారుడు గాయపడిన సంఘటన ఫిల్మ్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకొంది. ఫిల్మ్‌నగర్ పోలీసుల కథనం ప్రకారం.. హైదర్‌నగర్ ప్రాంతానికి చెందిన ప్రైవేటు ఉద్యోగి నవీద్ బంజారాహిల్స్ రోడ్ నంబరు 12లోని లోటస్ పాండ్ వద్ద తన ద్విచక్రవాహనంపై వెళ్తున్నాడు. అదే సమయంలో ముందు నిలిపిన ఒక ఇన్నోవా వాహనం డోరు ఆకస్మాత్తుగా తీయడంతో వెనుక నుంచి వాహనంపై వచ్చిన నవీద్ వాహనం డోర్‌కు తగిలి కిందపడిపోయాడు. దీంతో అతనికి తీవ్ర గాయలవ్వగా స్థానికులు ఆసుపత్రికి తరలించారు. అతనితోపాటు నాగరాజు అనే మరో వ్యక్తికి సైతం గాయలయ్యాయి. ఈ సంఘటనపై ఫిల్మ్‌నగర్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

బోరబండలో మినీ టిప్పర్ ఢీకొని ఒకరి మృతి

జూబ్లీహిల్స్, డిసెంబరు 29, ప్రభాతవార్తః

బోరబండలో మినీ టిప్పర్ ఢీకొని ఒకరు మృతిచెందగా మరొకరు గాయపడ్డారు. బోరబండ పోలీసుల కథనం ప్రకారం.. బోరబండకు చెందిన కరీముద్దీన్(57) మంగళవారం బోరబండ పోలీస్ స్టేషన్‌కు సమీపంలోని ఒక స్టా రిపేర్ దుకాణానికి వచ్చాడు. స్టా రిపేర్ చేయించుకొనే క్రమంలో అటుగా వచ్చిన ఒక మినీ టిప్పర్ ఒక్కసారిగా అదుపుతప్పి స్టా రిపేర్ దుకాణం మీదకు దూసుకొచ్చింది. అక్కడే ఉన్న రెండు వాహానాలను ఢీకొట్టుకొని వచ్చి అక్కడే ఉన్న కరీముద్దీన్‌ను ఢీకొట్టింది. దీంతో అతను అక్కడికక్కడే మృతిచెందాడు. స్టా రిపేర్ దుకాణదారు అయిన యూసుఫ్‌కు గాయలవ్వగా అతన్ని స్థానికులు ఆసుపత్రికి తరలించారు. స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. కాగా బ్రేకులు ఫెయిల్ కావడం వల్ల ప్రమాదం చోటుచేసుకున్నట్లు వాహన డ్రైవర్ రాజు పోలీసులకు తెలిపారు. పోలీసులు రాజుకు డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించగా మద్యం సేవించలేదని గుర్తించారు. పోలీఉసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

సీనియర్ జర్నలిస్టు టికె లక్ష్మణరావు మృతి

సైఫాబాద్, డిసెంబరు 30 ప్రభాతవార్త: సీనియర్ జర్నలిస్టు, మఫసిల్ స్పెషలిస్టుగా పేరుగాంచిన టికె లక్ష్మణరావు (70) ఇక లేరు తెలుగు పత్రికా రంగంలో తనకంటూ ఒక ప్రత్యేకమైన అధ్యాయాన్ని రాసుకున్న లక్ష్మణరావు గత కొంత కాలంగా ఆనారోగ్యంతో హైదరాబాద్‌లోని నిమ్ స ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మంగళవారం ఉదయం గుండెపోటుతో తుది శ్వాస విడిచారు. ఆయన మరణం పట్ల జర్నలిస్టులు, జర్నలిస్టు సంఘాలు తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. 1954లో తూర్పుగోదావరి జిల్లాలో జన్నించిన లక్ష్మణరావు పిఠాపురంలో ఇంటర్, డిగ్రీ వరకు చదివారు. ఆయన పిహెచ్‌డి కూడా చేశారు. రాజకీయాలంటే ఎంతో ఇష్టం ఉండటంతో ఉదయం పత్రికలో అవకాశం రావడంతో 1984 లో చేరారు. ఉదయం, ఆంధ్రభూమి, వార్త, సాక్షి దినపత్రికల్లో వివిధ పోస్టులలో కీలకబాధ్యతలు నిర్వహించారు. బుధవారం గోపన్నపల్లిలోని జర్నలిస్టుల కాలనీ ఆయన అంత్యక్రియలు జరగనున్నాయి. లక్ష్మణరావు మృతి పట్ల తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టిడబ్ల్యూజెఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు ఎం.సోమయ్య, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కె.పాండురంగారావు ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేస్తూ, కుటుంబ సభ్యులకు సానుభూతి తెలియజేశారు.

మణికొండలో దోమల బెడద తొలగించాలని డిసికి వినతి

- డిసి కృష్ణమోహన్‌రెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన ప్రతినిదుల బృందం

నార్సింగి, డిసెంబర్ 30 ప్రభాతవార్త : మణికొండ, నెక్‌నాంపూర్ డివిజన్ల పరిధుల్లో దోమల బెడద తీవ్ర రూపం దాల్చిందని, ఈ సమస్యను పరిష్కరించాలని కోరుతూ ఆల్ కాలనీస్ ఫెడ్రేషన్ అధ్యక్షులు వంశీ, ఇతర ప్రతినిధుల బృందం డిసి కృష్ణమోహన్‌రెడ్డికి వినతిపత్రంను అందజేశారు. ఈ సందర్భంగా వంశీ మాట్లాడుతూ మణికొండ, నెక్‌నాంపూర్ డివిజన్ల పరిధుల్లో ఆమోదించబడి, పెండింగ్‌లో ఉన్న పనులను వెంటనే పూర్తి చేయాలని డిసిని కోరామన్నారు. అలాగే ఆక్రమణలను తొలగించాలని వినతిపత్రంలో పేర్కొన్నామన్నారు. చెరువుల నుంచి వచ్చే డ్రైనేజి నీటిని మళ్లించినట్లు డిసి తెలిపారని, దీంతో దోమల వృద్ధి ఆగిపోతుందని వివరించారన్నారు. ఓపెన్ డ్రైనేజి కాలువలు, చెరువులలో దోమల వృద్ధి నిర్మూలన కోసం దోమ లార్వాలను నాశనం చేసేందుకు మందులు పిచికారి చేయాలని కోరినట్లు వంశీ వివరించారు. మేము డిసి దృష్టికి తీసుకెళ్లిన సమస్యలను వెంటనే పరిష్కరిస్తామని డిసి హామీనిచ్చారని వంశీ తెలిపారు.

నార్సింగి సర్కిల్ డిసి కృష్ణమోహన్‌రెడ్డికి శుభాకాంక్షలు తెలుపుతున్న ఆల్‌కాలనీస్ ఫెడ్రేషన్ ప్రతినిధుల బృందం.

సిఎం ప్రజావాణి చొరవతో గ్రూప్-3 ల్యాబ్ టెక్నీషియన్లకు ఉద్యోగాలు

..చిన్నారెడ్డిని సన్మానించిన అభ్యర్థులు

చిన్నారెడ్డిని శాలువాతో సత్కరించిన ల్యాబ్ టెక్నీషియన్లు.

బేగంపేట డిశంబరు 30,ప్రభాతవార్త

మహాత్మా జ్యోతిబా పూలే ప్రజాభవన్‌లో సీఎం ప్రజావాణీ ఇంచార్జి,రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ ఛైర్మన్ డా.జి.చిన్నారెడ్డిని పబ్లిక్ సర్వీస్ కమీషన్ గ్రూప్3 ల్యాబ్ టెక్నీషియన్ అభ్యర్థులు పరిక్షా ఫలితాలు త్వరిత గతిన వెలువడి ఉద్యోగాలు లభించడంతో డా.చిన్నారెడ్డి,స్టేట్ నోడల్ అధికారి దివ్య దేవరాజన్‌లను వారు శాలువాలతో సన్మానించారు. తమకు అండగా నిలిచినందుకు కృతజ్ఞతలు తెలియజేసారు.తమకు ఉద్యోగాలు లభించేలా కృషి చేసిన సీఎం ప్రజావాణీ బృందానికి అభ్యర్థులు కృతజ్ఞతలు తెలియజేసారు.

నాన్ డ్యూటీ పెయిడ్ మద్యం బాటిళ్ల స్వాధీనం

గోవా, ఢిల్లీ నుంచి తరలిస్తున్న వైనం

ఎల్.బి.నగర్, డిసెంబర్ 30 ప్రభాతవార్త:

ఇతర రాష్ట్రాల నుంచి అక్రమంగా తరలిస్తున్న నాన్ డ్యూటీ మద్యం బాటిల్లను ఎక్సైజ్ పోలీసులు పట్టుకున్నారు. ఈ సంఘటన సరూర్‌నగర్ ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..డివ్యూటీ కమిషనర్ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ రంగారెడ్డి జిల్లా డిస్ట్రిక్ట్ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారి ఆదేశాల మేరకు సరూర్‌నగర్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఏఈఎస్ జీవన్ కిరణ్ ఆధ్వర్యంలో పహాడీషరీఫ్ ప్రాంతంలో ఎయిర్‌పోర్ట్ నుంచి వచ్చే వాహనాలపై విస్తృత తనిఖీలు చేపట్టారు. ఈ తనిఖీల్లో గోవా, ఢిల్లీ రాష్ట్రాల నుంచి అక్రమంగా తరలిస్తున్న 229 నాన్ డ్యూటీ పెయిడ్ మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటనకు సంబంధించి 12 కేసులు నమోదు చేసినట్లు అధికారులు తెలిపారు. ఇతర రాష్ట్రాల నుంచి నాన్ డ్యూటీ పెయిడ్ మద్యం బాటిళ్లు తీసుకువస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అక్రమ మద్యం రవాణాను పూర్తిగా అడ్డుకునేందుకు నిత్యం తనిఖీలు నిర్వహిస్తామని స్పష్టం చేశారు. బాడీలను స్వాధీనం చేసుకున్న పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

మద్యాన్ని స్వాధీనం చేసుకున్న ఎక్సైజ్ పోలీసులు

రక్షణ శాఖ సంయుక్త కార్యదర్శిని కలిసిన సతీష్ గుప్త

కంటోన్మెంట్,డిసెంబర్ 30 ప్రభాతవార్త:

కంటోన్మెంట్ బోర్డు ఎన్నికలు తక్షణమే నిర్వహించాలని కోరుతూ కంటోన్మెంట్ 5వ వార్డుకు చెందిన సామాజి కార్యకర్త తేలుకుంట సతీష్ గుప్త రక్షణ శాఖ సంయుక్త కార్యదరిశ రాఖేష్ మిట్టల్‌కు వినతిపత్రం అందజేశారు.

కంటోన్మెంట్ బోర్డును జిహెచ్ఎంసీలో విలీనం చేయాలి : వికాస్‌మంచ్

కంటోన్మెంట్,డిసెంబర్ 30 ప్రభాతవార్త:

కేంద్ర ప్రభుత్వ ఆధీనంలో ఉన్న కంటోన్మెంట్ బోర్డు ప్రాంతాలను జిహెచ్ఎంసీలో విలీనం చేసిన తరువాతనే స్థానిక ఎన్నికలు నిర్వహించాలని కంటోన్మెంట్ వికాస్ మంచ్ ప్రధాన కార్యదర్శి సంకి రవిందర్ మంగళవారం రక్షణ శాఖ జాయింట్ సెక్రటరీ రాఖేష్ మిట్టల్‌కు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో వికాస్ మంచ్ కమిటీ ప్రతినిధులు గిరి, అంబాల శ్రీను, ప్రభుగుప్త, వసి తదితరులు పాల్గొన్నారు. ఈ అంశంపై బోర్డు సిఈఓ అరవింద్ ద్వివేది,బోర్డు నామినేటెడ్ మెంబర్ బానుక నర్మద లకు వినతిపత్రం అందజేశారు.

క్రీడాకారులకు బహుమతులు అందజేత

కార్పొరేటర్ రావుల శేషగిరి గురుస్వామితో క్రీడాకారులు

జీడిమెట్ల, డిసెంబర్ 30, ప్రభాతవార్త

కుత్బుల్లాపూర్ మైనార్టీ మేనేజ్మెంట్ స్కూల్స్ అసోసియేషన్ స్పోర్ట్స్ టోర్నమెంట్లో పాల్గొని గెలుపొందిన వారికి మంగళవారం గాజులరామారం ఆక్సిజన్ పార్క్ పరిధిలో స్పోర్ట్స్ క్లబ్‌లో బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు గాజులరామారం కార్పొరేటర్ రావుల శేషగిరి గురుస్వామి ముఖ్య అతిథిగా విచ్చేసి నవాబ్ భాయితో కలిసి బహుమతులను అందజేశారు.



శ్రీధర్‌శర్మకు నామప్రచార శిరోమణి పురస్కారం అందజేస్తున్న దృశ్యం

శ్రీధర్‌శర్మకు నామప్రచార శిరోమణి పురస్కార ప్రదానం

మర్కుక్, డిసెంబరు 30 (ప్రభాతవార్త): శతకోటి హరే రామ నామ జప యజ్ఞంలో భాగంగా వైకుంఠ ఏకాదశి వేడుకలను మండల పరిధిలోని పాండురంగ ఆశ్రమంలో మంగళవారం వైభవంగా నిర్వహించగా భక్తులు పెద్దసంఖ్యలో స్వామిని దర్శించుకున్నారు. 80గ్రామాలకు చెందిన భగవత్ సేవా సమాజం శాఖల సమ్మేళనం అద్భుతంగా జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా శతకోటి హరే రామ నామ జప యజ్ఞంలో కీలకంగా వ్యవహరించిన ఆదరాసుపల్లి శ్రీధర్‌శర్మకు ఆశ్రమం తరపున నామప్రచార శిరోమణి పురస్కారాన్ని ప్రదానం చేశారు. కార్యక్రమంలో పాల్గొన్న భక్తులు, ఆయా గ్రామాల ప్రతినిధులు శ్రీధర్‌శర్మ కృషిని కొనియాడారు. ఇదిలా వుండగా భావానందపూర్ గ్రామ సర్పంచ్ సత్తమ్మ ఆధ్వర్యంలో గ్రామానికి చెందిన యువత పెద్దఎత్తున పాండురంగ ఆశ్రమానికి చేరుకొని గురు పుత్రులు అయిన అప్పాల సత్యనారాయణశర్మ, విఠలశర్మ, రసరాజశర్మ లను ఘనంగా సన్మానించి గురువందన కార్యక్రమాన్ని నిర్వహించారు.

ఘనంగా ముక్కోటి ఏకాదశి వేడుకలు

మర్కుక్‌లో శ్రీ రంగనాయకస్వామి శోభాయాత్ర నిర్వహిస్తున్న దృశ్యం

మర్కుక్, డిసెంబరు 30 (ప్రభాతవార్త): ముక్కోటి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని మర్కుక్‌లోని శ్రీరంగనాయకస్వామి దేవాలయంలో మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించగా భక్తులు పెద్దసంఖ్యలో ఉత్తర ద్వారం గుండా స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఉదయం నుంచే స్వామివారికి అభిషేకాలు, అలంకార సేవలు నిర్వహించగా ఆలయం భక్తులతో కిటకిటలాడింది. అనంతరం శ్రీరంగనాయకస్వామి వారి శోభాయాత్రను గ్రామవీధుల్లో నిర్వహించగా స్వామివారి నామస్మరణతో మార్మోగింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బి.రాణి మల్లేశం, ఉపసర్పంచ్ మహేష్, ఆలయ నిర్వాహకులు, గ్రామస్తులు, భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

కొండపాక, కుకునూరుపల్లి మండలాల్లో...

కొండపాక, డిసెంబరు 30, ప్రభాతవార్త : వైకుంఠ ఏకాదశి (ముక్కోటి ఏకాదశి) సందర్భంగా మంగళవారం కుకునూరుపల్లి, కొండపాక మండలాల్లోని దేవాలయాల్లో భక్తులు ఉత్తరద్వారా దర్శనం చేసుకొని మొక్కులు మొక్కుకున్నారు. కుకునూరుపల్లి రామాలయంలో, అనంద నిలయంలోని వెంకటేశ్వరాలయంలో, దుద్దెడ, సిర్సనగండ్ల, కొండపాక తదితర గ్రామాల్లో భక్తులు అధిక సంఖ్యలో వెళ్ళి దైవ దర్శనం చేసుకున్నారు.

హనుమాన్ దేవాలయంలో ప్రత్యేక పూజలు

గజ్వేల్ టౌన్, డిసెంబరు 30 (ప్రభాతవార్త): పట్టణంలోని అంగడిపేట హనుమాన్ దేవాలయంలో మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణానికి చెందిన కావర్తి నవ్యశ్రీ నవీన్ దంపతుల ఆధ్వర్యంలో ఆలయానికి విచ్చేసిన భక్తులకు పులిహోర పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కొమురవెల్లి దేవస్థానం డైరెక్టర్ నంగునూరి సత్యనారాయణ, పత్తిని లక్ష్మయ్య, గంగిశెట్టి ఉమేష్, కైలాస ప్రశాంత్, స్వాతి, శ్రీను, నాగేందర్ తదితరులు పాల్గొన్నారు.

స్వామి వారిని దర్శించుకున్న జిల్లా డిప్యూటీ ప్రాజెక్టు ఆఫీసర్

డిపిఓ రవీందర్‌ను సత్కరిస్తున్న ఆలయ అధికారులు, అర్చకులు

కొమురవెల్లి, డిసెంబరు 30, ప్రభాతవార్త : మండల కేంద్రంలోని శ్రీ కొమురవెల్లి మల్లికార్జున స్వామిని జిల్లా డిప్యూటీ ప్రాజెక్టు ఆఫీసర్(డిపిఓ) రవీందర్ మంగళవారం దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారి ఆశీర్వాదాలు పొందిన అనంతరం ఆలయ అర్చకులు తీర్థప్రసాదాలు అందజేశారు. కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు మహాదేవుని మల్లికార్జున్, ఎంపిడివో, సర్పంచ్ గొల్లపల్లి పద్మ, అంజనేయులు, పంచాయతీ కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.

టిపిటిఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ

టిపిటిఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న ఆర్డీవో చంద్రకళ

గజ్వేల్ టౌన్, డిసెంబరు 30 (ప్రభాతవార్త): టిపిటిఎఫ్ 2026 నూతన సంవత్సర క్యాలెండర్‌ను మంగళవారం గజ్వేల్ ఐడిసి కార్యాలయంలో ఆర్డీవో చంద్రకళ చేతులమీదుగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శ్రావణ్‌కుమార్, ఎంఈవో కృష్ణ, టిపిటిఎఫ్ జోన్ కన్వీనర్ జల్లెల్ల శ్రీనివాస్‌యాదవ్, రాష్ట్ర కౌన్సిలర్ బి.రాజులు, జిల్లా మహిళా కార్యదర్శి బి.మంజుల, పూర్వ అధ్యక్షులు ఏ.రామచంద్రం, గజ్వేల్, వర్గల్, జగదేవ్‌పూర్ మండలాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు నాగరాజు, విద్యాసాగర్, పర్వతం నర్సయ్య, అక్కారం సత్తయ్య, టిపిటిఎఫ్ నాయకులు, ఉపాధ్యాయులు శంకర్, పరమేశ్వర్, మల్లేశం, రాజేశం, శ్రీనివాస్, దీవెన, వేణు, గీతాంజలి, చంద్రం, రాములు, శ్రీనివాస్, మధుసూదన్‌రావు పాల్గొన్నారు.

నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు : ఎస్ఐ

కోహెడ, డిసెంబరు 30, ప్రభాతవార్త : నూతన సంవత్సర వేడుకల సందర్భంగా నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని ఎస్ఐ అభిలాష్ అన్నారు.మంగళవారం ఆయన మాట్లాడుతూ నూతన సంవత్సర వేడుకలు ప్రశాంతంగా జరుపుకోవాలని చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడిన సామాన్య ప్రజలకు ఇబ్బందులు కలిగించిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.రోడ్లపై కేకులు కట్ చేయరాదని డిజెలు పెట్టకూడాదన్నారు. వేడుకలను కుటుంబ సమేతంగా ఇళ్లలోనే సంతోషంగా జరుపుకోవాలన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపడం ట్రిపుల్ రైడింగ్, రాష్ డ్రైవింగ్,రాంగ్ రూట్ డ్రైవింగ్, దాడులు, బెదిరింపులకు పాల్పడం రోడ్లపై వెళ్తున్న వారిని ఇబ్బందులకు గురి చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. మండల ప్రజలు ప్రశాంతమైన వాతావరణంలో నూతన సంవత్సర వేడుకలను నిర్వహించుకోవాలన్నారు.

వార్డుల విభజనలో ప్రజ్ఞాపూర్‌కు అన్యాయం

-బిజెపి యువ నేత సల్ల శ్రీనివాస్

గజ్వేల్, డిసెంబరు 30 (ప్రభాతవార్త): గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ వార్డుల విభజనలో ప్రజ్ఞాపూర్‌కు తీవ్ర అన్యాయం జరిగిందని ప్రజ్ఞాపూర్ బిజెపి యువ నాయకుడు సల్ల శ్రీనివాస్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. మంగళవారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ గతంలో గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీలో 20 వార్డులు ఉండగా కొత్తగా మల్లన్నసాగర్ ముంపు గ్రామాలు ఆర్‌అండ్‌ఆర్ కాలనీ ప్రజలు మున్సిపాలిటీలో విలీనం కావడంతో విస్తరణ పెరిగిందన్నారు. మున్సిపాలిటీలో ఓటర్ల సంఖ్య పెరిగినా వార్డుల సంఖ్యను పెంచలేదన్నారు. 20 వార్డులుగా ఉన్న మున్సిపాలిటీని 30 వార్డులు చేస్తే పరిపాలన సులభతరమవుతుందని అన్నారు. ప్రజ్ఞాపూర్‌లో గతంలో నాలుగువార్డులు ఉన్నప్పటికీ అనేక సమస్యలతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొన్నారని, ప్రస్తుతం రెండు వార్డులుగా మార్చడంతో ఇంకా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజ్ఞాపూర్‌లో గతంలో కంటే ఓటర్ల సంఖ్య పెరిగిందని, వార్డుల సంఖ్య కూడా పెరుగుతుందని ప్రజలు ఆశించారని, వారి ఆశలపై నీళ్లు చల్లారని అన్నారు. ఇప్పటికైనా వార్డుల పునర్విభజనపై అధికారులు స్పందించి సమీక్షచేసి పరిపాలనకు ప్రజలకు సౌకర్యంగా అనుకూలంగా ఉండేలా శాస్త్రీయబద్ధంగా వార్డుల విభజన చేయాలని కోరారు.

గ్రామాలకు అవసరమైన ప్రతిపాదనలు తయారుచేయండి : ఎంపిడివో రమేష్

హుస్నాబాద్ టౌన్, డిసెంబరు 30, ప్రభాతవార్త : మండలంలోని కార్యదర్శులు అందరూ ఆయా గ్రామాలలో అవసరమైన ప్రతిపాదనలు తయారు చేసి ఇవ్వాలని మండల ప్రజాపరిషత్ అధికారి రమేష్ ఆయా శాఖల అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. మంగళవారం పట్టణంలోని మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో మండలస్థాయి అధికారులు, పంచాయతీ కార్యదర్శులతో సమన్వయ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ప్రతీ అధికారి, కార్యదర్శులతో పాటు గ్రామస్థాయిలో పనుల ప్రతిపాదనలు, పెండింగ్‌లో ఉన్న ప్రతిపాదనలు తయారుచేసి కార్యాలయంలో సమర్పించాలన్నారు. అంతే కాకుండా సంక్రాంతి వేడుకల సందర్భంగా గ్రామ స్థాయిలో నిర్వహించే ముగ్గుల పోటీలు విజయవంతం చేయాలన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ లక్ష్మారెడ్డి, ఎంఈవో బండారి మనీల, ఏపిఎం తిరుపతి, విద్యుత్ శాఖ డీఈ, ఏఈ, ఎంపివో మోహన్‌తో పాటు తదితరులు ఉన్నారు.

గ్రామీణ విద్యార్థుల్లో అపారమైన ప్రతిభ దాగిఉంది

చిన్నకోడూరు, డిసెంబరు 30, ప్రభాతవార్త : గ్రామీణ ప్రాంత విద్యార్థులో అపారమైన ప్రతిభ దాగి ఉంటుందని యువనాయకుడు పారిశ్రామికవేత్త వంగ రాజేశ్వర్‌రెడ్డి అన్నారు. తెలంగాణ గణిత ఫోరం ఆధ్వర్యంలో జాతీయ గణిత దినోత్సవ(శ్రీ రామానుజన్ జయంతి) సందర్భంగా మంగళవారం జిల్లా స్థాయి గణిత ప్రతిభ పోటీ పరీక్ష మండల పరిధిలోని ఇబ్రహీంనగర్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొని పోటీలో గెలిచిన విద్యార్థులకు బహుమతులు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గణితం అనేది కేవలం పరీక్షల్లో మార్కులు తెచ్చే ఒక విషయమే కాకుండా జీవితాన్ని సరైన దిశలో నడిపించే ఆలోచనా శక్తిని పెంపొందించే శాస్త్రం అన్నారు. ప్రపంచానికి గణితాన్ని పరిచయం చేసిన మహానుభావుడు శ్రీనివాస రామానుజన్ అని ఆయన జీవితం ప్రతి విద్యార్థికి ప్రేరణగా నిలుస్తుందన్నారు. విద్యార్థులు పోటీ భావనతో కాకుండా జ్ఞానం సంపాదించాలనే లక్ష్యంతో ముందుకు సాగాలన్నారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు విద్యార్థులను ప్రోత్సహిస్తూ వారి భవిష్యత్తుకు బలమైన పునాది వేయాలన్నారు. విద్యార్థుల విద్యాభివృద్ధికి ఎల్లప్పుడూ సహకరిస్తానని తెలిపారు. కార్యక్రమంలో ఎంఈవో పాశికంటి తిరుపతి, సర్పంచ్ ములకల వజ్రమ్మకుంటయ్య, చిన్నకోడూరు హైస్కూల్ హెచ్ఎం లక్ష్మయ్య, ఉపాధ్యాయులు, తెలంగాణ గణిత ఫోరం ప్రతినిధులు, విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

మహిళలు ఆర్థికంగా ఎదిగేందుకు సహకరించాలి

చిలిపిచెడ్, డిసెంబరు 30 ప్రభాతవార్త ఃి నర్సాపూర్ మండల సమాఖ్య కార్యాలయంలో చిలిపిచెడ్ ఎస్వీఈపి బ్లాక్ సిఆర్‌పిలకు, సీసీలకు సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా ప్రాజెక్టు మేనేజర్ నాన్ ఫామ్ యాదయ్య హాజరై సమావేశ ఉద్దేశించి మాట్లాడుతూ నూతన వ్యాపారాల ప్రారంభం మరియు ప్రస్తుత వ్యాపారాలకి కావాల్సిన నైపుణ్యాలు మార్కెటింగ్, రుణ సదుపాయాలు అందించడం కై ఏర్పడిన ఈ ప్రాజెక్టుని సీఆర్‌పిలు, సీసీలు అకుంఠిత దీక్షతో పనిచేసి మహిళలు ఆర్థికంగా ఎదగడానికి సహకరించాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో డిపిఎం యాదయ్య తో పాటు ఎస్వీ ఈపి ఏపిఎం.గౌరీ శంకర్, నర్సాపూర్ కౌడిపల్లి ఏపీఎంలో సంగమేశ్వర్, సంగీత, సీసీలు నాగరాజు,రవీందర్, శ్రీకాంత్, ప్రవీణ, సబిత, వెంకటలక్ష్మి, రజిత,భాగ్య, పురుషోత్తం, రమేష్, అకౌంటెంట్ మల్లేశం, మరియు సిఆర్‌పిలు పాల్గొన్నారు.

సబ్సిడీ రాయితీని సద్వినియోగం చేసుకోవాలి

మెదక్ టౌన్, డిసెంబరు 30, ప్రభాతవార్త: జిల్లాలోగల లింగ మార్పిడి (ట్రాన్స్ జెండర్స్) గల వ్యక్తులకు మాత్రమే తెలియజేయునదేమనగా, 2025 28 ఆర్థిక సంవత్సరమునకు గాను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము ద్వారా 18 సంవత్సరముల నుండి 55 సం.ల మధ్య వయస్సు కలిగి ఉండి ప్రభుత్వము ద్వారా అందించిన ఏదైనా శిక్షణా కార్యక్రమాలలో శిక్షణ పొందిన వారికి మరియు స్వయం ఉపాధి నిమిత్తం చిన్న పాటి చిరు వ్యాపారు నెలకొల్పబోయే లింగ మార్పిడి (ట్రాన్స్ జెండర్స్) గల వ్యక్తులకు రూ. 75,000/ లకు మించకుండా 100!! సబ్సిడీ రూపేనా మంజూరుచేయుటకు ప్రభుత్వ ఉత్తర్వులననుసరించి మార్గదర్శకాలు జారీచేయడమైనది.కావున 18 సంవత్సరముల నుండి 55 సం.ల వయస్సు కలిగిన లింగ మార్పిడి (ట్రాన్స్ జెండర్స్) గల వ్యక్తులు ఇట్టి పత్రికా ప్రకటన వెలువడిన తేది నుండి 10 రోజుల లోపు లోపు సంబందిత అన్ని ద్రువపత్రములతో జిల్లా సంక్షేమ అధికారి, మహిళ, శిశు దివ్యాంగుల మరియు వయో వృద్ధుల సంక్షేమ శాఖ,, సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయము, మెదక్‌లో దరఖాస్తు చేసుకోవాలి ఇతర వివరాలకై జిల్లా సంక్షేమ అధికారి, మహిళ, శిశు దివ్యాంగుల మరియు వయో వృద్ధుల సంక్షేమ శాఖ, మెదక్ గారిని అన్ని కార్యాలయ పనివేళలలో సంప్రదించగలరని తెలియజేయడమైనదనీ జిల్లా సంక్షేమ అధికారి హేమ భార్గవి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.

ప్రజలకు ఇబ్బంది కలిగించొద్దు : ఎస్ఐ

కొండాపూర్ డిసెంబరు 30 ప్రభాతవార్త : నూతన సంవత్సర వేడుకలు జరుపుకునే వారు ప్రజలకు ఇబ్బంది కలిగించే రీతిలో వేడుకలు జరపవద్దని ఎస్ఐ సోమేశ్వరీ అన్నారు. మంగళవారం ఆమె మాట్లాడుతూ నూతన సంవత్సర వేడుకల పేరుతో ప్రజా జీవనానికి భంగం కలిగిస్తే చట్టపరమైన చర్యలు తప్పవన్నారు. బందోబస్తు, పెట్రోలింగ్, డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు. ముమ్మరంగా చేపడతామన్నారు. నూతన సంవత్సర వేడుకలు నిర్వహించుకునే వారు పోలీసుల సూచనలు, పాటించడం ద్వారా అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నివారించవచ్చని తెలిపారు ప్రమాదాలకు దూరంగా ఉండి పిల్లలు,పెద్దలు అందరూ తమ ఇండ్లలోనే కుటుంబ సభ్యులతో కలిసి ఉత్సవాలు జరుపుకోవాలని అన్నారు. డిసెంబర్ 31 రాత్రి నిరంతర పెట్రోలింగ్ నిర్వహించబడుతుంది. రాష్ డ్రైవింగ్, రాష్ రైడింగ్, బైక్ రేసింగ్, స్టంట్స్ వంటి ప్రమాదకర చర్యలకు ఎవరూ పాల్పడరాదు. నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవన్నారు.న్యూ ఇయర్ వేడుకల్లో నిషేధిత డ్రగ్స్, గంజాయి వంటి మత్తు పదార్థాల విక్రయం లేదా వినియోగంపై కఠిన చర్యలు ఉంటాయి. మద్యం దుకాణాలు నిర్ణీత సమయానికే మూసివేయాలి, మైనర్లకు మద్యం విక్రయించరాదు. బహిరంగ ప్రదేశాలు, ప్రభుత్వ స్థలాల్లో మద్యం సేవిస్తే కేసులు నమోదు చేస్తాం. అదేవిధంగా న్యూ ఇయర్ ఆఫర్ల పేరుతో సైబర్ నేరగాళ్లు మోసాలకు పాల్పడే అవకాశం ఉన్నందున, అపరిచితులకు వ్యక్తిగత సమాచారం, బ్యాంక్ ఖాతా వివరాలు, పిన్ నంబర్లు ఇవ్వవద్దు. అపరిచిత వ్యక్తుల ద్వారా వచ్చిన న్యూ ఇయర్ మెసేజ్ ఓపెన్ చేయరాదు మరియు ఫార్వర్డ్ చేయరాదు.అత్యవసర పరిస్థితుల్లో దయాల్ 100 కు ఫోన్ చేసి పోలీసు సేవలను వినియోగించు కోవాలని అన్నారు.

కొత్త సంవత్సరం వేడుకలను ప్రశాంతంగా జరుపుకోవాలి

పుల్‌కల్, డిసెంబరు 30, ప్రభాతవార్త: నూతన సంవత్సరం వేడుకలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని ఎస్ఐ విశ్వజన సూచించారు. 31 రాత్రికి పోలీసులు పెట్రోలింగ్ నిర్వహిస్తారని, మద్యం తాగి వాహనాలు నడిపినా, రోడ్లపై తిరిగాడిని చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రజలు ఇళ్లల్లో కుటుంబ సభ్యులతో కలిసి ఆనందోత్సవాలతో వేడకలు జరుపుకునేలా చూసుకోవాలని ఉమ్మడి పుల్‌కల్ మండల ప్రజలకు సూచించారు.

నిబంధలు పాటిస్తూ వేడుకలు జరుపుకోవాలి

జహీరాబాద్, డిసెంబరు 30, ప్రభాతవార్త: నూతన సంవత్సరం వేడుకలను డిసెంబర్ 31వ రాత్రి ప్రశాంత వాతావరణంలో ప్రజలకు ఇబ్బందులు కల్గకుండా పోలీసులు సూచించిన మార్గంలో వేడుకలను జరుపుకోవాలని కోహీర్ ఎస్ఐ నరేష్ మండల ప్రజలకు సూచించారు. రోడ్లపై కేక్ కటింగ్‌లు చేయకూడదని, మద్యం సేవించి వాహనాలు తోలినా, రోడ్లపై సంచరించినా కఠిన చర్యలు తప్పవన్నారు. డ్రంక్ ఆండ్ డ్రైవ్‌లో పట్టుబడితే జైలు శిక్షకు గురికావాల్సి వస్తుందన్నారు.

నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న ఆర్డీవో మహిపాల్‌రెడ్డి

పిఆర్‌టియు టిఎస్ నూతన క్యాలెండర్ ఆవిష్కరణ

నర్సాపూర్, డిసెంబరు 30. ప్రభాతవార్త: పిఆర్‌టియు టిఎస్ నర్సాపూర్ మండల శాఖ ఆధ్వర్యంలో పిఆర్‌టియు టిఎస్ 2026 నూతన సంవత్సర క్యాలెండర్ మంగళవారం నర్సాపూర్‌లోని ఆర్డీవో కార్యాలయంలో ఆర్డీవో మహిపాల్‌రెడ్డి ఆవిష్కరించారు. పిఆర్‌టియు టిఎస్ మెదక్ జిల్లా 2026 నూతన క్యాలెండర్‌ను నేడు ఆర్డీవో కార్యాలయం లో ఆర్డీవో మహిపాల్ రెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరించినారు.ఈ నూతన క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమంలో మండల విద్యాధికారి తారా సింగ్, పిఆర్‌టియు టిఎస్ మెదక్ జిల్లా ప్రధాన కార్యదర్శి సామ్యా నాయక్, నర్సాపూర్ మండల అధ్యక్షులు శ్రీ జ్యోతి , ప్రధాన కార్యదర్శి భీమ్లా నాయక్, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు ప్రసన్న కుమార్, వీరేశం, చెన్నా, రాష్ట్ర కార్యదర్శి కట్ట మల్లయ్య, మండల అసోసియేట్ అధ్యక్షులు ఇంతియాజ్, కార్యదర్శి భీమ్లా నాయక్, మహిళా కార్యదర్శి సరిత, నాగభూషణం, సత్యనారాయణ, జేత్య, పిఆర్‌టియు ఉపాధ్యాయులు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ప్రతి వ్యాపారస్తుడు లైసెన్స్ కలిగి ఉండాలి మున్సిపల్ అధికారులు

నర్సాపూర్, డిసెంబరు 30, ప్రభాతవార్త: నర్సాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని ప్రతి ఒక్క వ్యాపారి తప్పనిసరిగా వృత్తి వ్యాపార లైసెన్సులు కలిగి ఉండాలని మున్సిపల్ శానిటరీ ఇన్స్పెక్టర్ మహేష్ సూచించారు. మంగళవారం నర్సాపూర్ మున్సిపల్ కమిషనర్ శ్రీరామ్ చరణ్ రెడ్డి ఆదేశాల మేరకు నర్సాపూర్ పట్టణంలో స్వచ్ఛ సర్వేక్షన్ కార్యక్రమాన్ని నిర్వహించి వ్యాపార సంస్థలను పరిశీలించి తడి పొడి చెత్త పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలోని వ్యాపార సంస్థలు రోజువారీగా వెలువడే చెత్తను తప్పనిసరిగా తడి పొడిగా వేరుచేసి వారి కోసమే ఏర్పాటు చేసిన కమర్షియల్ వాహానానికి అందజేయాలని అన్నారు. అలా కాకుండా చెత్తను బహిరంగంగా పడవేసిన కాల్చివేసిన శాఖపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. అదేవిధంగా వ్యాపారస్తులు వృత్తి వ్యాపార లైసెన్సులు కలిగి ఉండాలని ఈ లైసెన్సులు లేనియెడల అట్టి వారిపై శాఖపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నర్సాపూర్ పట్టణమంతా పరిశుభ్రంగా ఉంచడానికి వ్యాపార సంస్థల ప్రతినిధులతో పాటు పుర ప్రజలు తమకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ శ్రీకాంత్, వార్డు అధికారులు జవాన్లు, జీన్స్, జనార్థన్, అశోక్, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.
న్యూ ఇయర్ వేడుకల సందర్భంగా ప్రత్యేక బందోబస్తు

సర్పంచుల సంఘం రాష్ట్ర కార్యదర్శిగా అవినాష్

నియామకపు పత్రాన్ని అందుకుంటున్న దృశ్యం

టేక్మాల్, డిసెంబరు 30, ప్రభాతవార్త: సర్పంచుల సంఘం రాష్ట్ర కార్యదర్శిగా మెదక్ జిల్లా టేక్మాల్ మండల పరిధిలోని బోడ్మట్‌పల్లి గ్రామ సర్పంచ్ తలారి అవినాష్‌కుమార్‌కు పోటుదక్కింది. మంగళవారం హైదరాబాదులో జరిగిన సమావేశంలో తెలంగాణ రాష్ట్ర సర్పంచుల సంఘం కార్యదర్శిగా తలారి అవినాష్ కుమార్‌కు నియామక పత్రాన్ని రాష్ట్ర సర్పంచుల ఫోరం వ్యవస్థాపక అధ్యక్షులు సౌధాని భూమన్నయాదవ్ రాష్ట్ర అధ్యక్షులు కథాయి ఆశాదీప్‌రెడ్డి నుంచి అందుకున్నారు. ఈ సందర్భంగా తలారి అవినాష్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజ నరసింహ కు, పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క కు, టేక్మాల్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు రమేష్, కమిటీకి, గ్రామ కమిటీ అధ్యక్షుడు శంకరప్పకు, యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు మహేష్ రెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిస్తే తెలియజేశారు. తనపై నమ్మకం ఉంచి మరో పదవిని కట్టబెట్టి బాధ్యతను పెంచారాని వారి నమ్మకాన్ని అమ్మ చేయకుండా రాష్ట్ర సర్పంచుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం దిశగా అడుగులు వేస్తామని గ్రామాభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని ఆయన అన్నారు.

రాష్ట్రస్థాయి పోటీలకు విద్యార్థి ఎంపిక

నర్సాపూర్, డిసెంబరు 30. ప్రభాతవార్త: నర్సాపూర్‌లోని గిరిజన గురుకుల కళాశాల విద్యార్థి అక్షయ్‌కుమార్ రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు ప్రిన్సిపల్ బలరాం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గురుకుల కళాశాల విద్యార్థి అక్షయ్ కుమార్ ఈనెల 11న మెదక్‌లోని ఇందిరా గాంధీ స్టేడియం లో జరిగిన తెలంగాణ క్లస్ కంట్రీ అథ్లెటిక్స్ ఛాంపియన్షిప్లో పాల్గొన్నాడని తెలిపారు. ఈ క్లస్ కంట్రీ అథ్లెటిక్స్ ఛాంపియన్షిప్ లో అండర్ 18 కేటగిరిలో 6 కే ఏం లో పాల్గొని ద్వితీయ స్థానం పొందాడని తెలిపారు. ఈ పోటీలో ప్రతిభ చూపిన అక్షయ్ కుమార్ వచ్చేనెల జనవరి రెండవ తేదీన హైదరాబాద్లోని గచ్చిబౌలి లో జరిగే ఈ అథ్లెటిక్స్ రాష్ట్రస్థాయి పోటీలో పాల్గొంటారని తెలిపారు. ఈ మేరకు రాష్ట్రస్థాయి పోటీకి ఎంపికైన గురుకుల విద్యార్థి అక్షయ్ కుమార్ ను గురుకుల కళాశాల ప్రిన్సిపల్ బలరాం, వైస్ ప్రిన్సిపల్ బాలరాజు, పిడి లక్ష్మ ణ్ ఉపాధ్యాయ బృందం అభినందించారు.

న్యూఇయర్ వేడుకలకు ప్రత్యేక బందోబస్తు

సిఐ జాన్‌రెడ్డి, ఎస్ఐ రంజిత్‌కుమార్‌రెడ్డి

నర్సాపూర్, డిసెంబర్ 30, ప్రభాతవార్త: డిసెంబర్ 31న జరుపుకునే న్యూ ఇయర్ వేడుకల సందర్భంగా ప్రజల, ఆస్తుల రక్షణ కోసమై ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేసినట్లు సిఐ జాన్‌రెడ్డి, ఎస్సై రంజిత్‌కుమార్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డిసెంబర్ 31 న్యూ ఇయర్ వేడుకల సందర్భంగా ప్రజల ప్రాణాలు ఆస్తుల భద్రత దృష్ట్యా పోలీసులు ప్రత్యేక బందోబస్తు ట్రాఫిక్ నియంత్రణ, డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ముఖ్యంగా డ్రంక్ అండ్ డ్రైవ్ లో కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. డ్రంక్ అండ్ డ్రైవ్ పట్టుబడితే జరిమానాలతోపాటు జైలుశిక్ష ఉంటుందన్నారు. అదేవిధంగా డ్రైవింగ్ లైసెన్స్ కూడా రద్దు చేస్తామని తెలిపారు. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించి పోలీస్ సిబ్బందికి సహకరించాలన్నారు. ఈ నూతన సంవత్సర వేడుకలను శాంతియుతంగా భద్రతతో ప్రశాంతంగా జరుపుకోవాలని సీఐ జాన్ రెడ్డి ఎస్సై రంజిత్ కుమార్ రెడ్డిలు సూచించారు.

సర్పంచ్‌లను సన్మానించిన మాజీ మంత్రి

జహీరాబాద్, డిసెంబరు 30, ప్రభాతవార్త: మొగుడంపల్లి మండల పరిధిలోని గౌసాబాద్ గ్రామంలో నూతనంగా సర్పంచ్‌గా బాధ్యతలు స్వీకరించిన అనసూజ నందప్పకు మంగళవారం అభినందన సభ నిర్వహించారు. కార్యక్రమానికి మాజీ మంత్రి చంద్రశేఖర్ హాజరై నూతన సర్పంచ్‌ను సన్మానించి అభినందించారు. గ్రామాభివృద్ధే లక్ష్యంగా పాలన సాగించాలని, అందుకు తమ వంతు సహకారం ఉంటుందన్నారు. కార్యక్రమంలో ఆయా మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

మాజీ మంత్రి, గౌసాబాద్ సర్పంచ్‌లను సన్మానిస్తున్న కాంగ్రెస్ నేతలు

వైకుంఠ ఏకాదశి సందర్భంగా హాజరైన భక్తులు

భక్తిశ్రద్ధలతో ముక్కోటి ఏకాదశి

సంగారెడ్డి మున్సిపాలిటీ డిసెంబర్ 30 ప్రభాతవార్త: మంగళవారం వైకుంఠ ఏకాదశి పురస్కరించుకొని సంగారెడ్డి జిల్లాలోని వైష్ణవాలయాలు సర్వాంగ సుందరంగా ముస్తాబయ్యాయి

భక్తులతో కిటకిటలాడిన కంబాలపల్లిలోని శ్రీలక్ష్మీవెంకటేశ్వర దేవాలయం

వెంకటేశ్వర దేవాలయానికి పోటెత్తిన భక్తులు

సదాశివపేట, డిసెంబరు 30 (ప్రభాతవార్త): కంబాలపల్లిలోని శ్రీలక్ష్మీ వెంకటేశ్వర దేవాలయం భక్తులతో కిక్కిరిసిపోయింది. ముక్కోటి ఏకాదశి సందర్భంగా స్వామివారు ఉత్తర ద్వారందా్వరా భక్తులకు దర్శనమిస్తున్నాడు. ఈ పవిత్రమైన రోజున స్వామివారిని ఉత్తర ద్వారం ద్వారా దర్శనం చేసుకుంటే అంతా మంచి జరుగుతుందని భక్తులు ఆత్మవిశ్వాసంతో సుదూర ప్రాంతాల నుండి కంబాలపల్లి గ్రామానికి వరుస కట్టారు. సర్పంచ్ ఇందూరి భారతమ్మ బాబు, ఉప సర్పంచ్ కుమ్మరి పార్వతమ్మ ఆంజనేయులు, మల్లేశం, టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు ఆంజనేయులు, దేవస్థాన కమిటీ సభ్యులు భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా స్వామివారి దర్శన భాగ్యం కల్పించారు.

తిరుమల శ్రీవారిని దర్శించుకున్న ఎమ్మెల్సీ దంపతులు



తిరుమల శ్రీవారిని దర్శించుకుంటున్న ఎమ్మెల్సీ అంజిరెడ్డి దంపతులు

రామచంద్రాపురం, డిసెంబరు 30, ప్రభాతవార్త: వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని ఆంధ్రప్రదేశ్‌లోని తిరుపతిలో కొలువున్న కలియుగ ప్రత్యక్ష దైవం తిరుమల శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయాన్ని బిజెపి పట్టభద్రుల ఎమ్మెల్సీ డాక్టర్ చిన్నమైల్ అంజిరెడ్డి ధర్మపత్ని భారతీయ జనతా పార్టీ సంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు చిన్నమైల్ గోదావరి అంజిరెడ్డి, కటుంబ సభ్యులతో కలిసి దర్శించుకున్నారు. ఆలయానికి చేరుకున్న ఎమ్మెల్సీ కుటుంబ సభ్యులను టిటిడి అధికారులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు ఎమ్మెల్సీ దంపతులకు వేదాశీర్వచనాలుచేసి తీర్థ ప్రసాదాలు అందచేశారు.

వెంకటేశ్వరస్వామిని దర్శించుకున్న కార్పొరేటర్ దంపతులు

రామచంద్రాపురం, డిసెంబరు 30, ప్రభాతవార్త: వైకుంట ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని మంగళవారం భెల్ టౌన్‌షిప్‌లోని శ్రీవెంకటేశ్వర స్వామి ఆలయాన్ని బిఆర్ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి వెన్నవరం ఆదర్శరెడ్డి, భారతీనగర్ డివిజన్ కార్పొరేటర్ వెన్నవరం సింధుఆదర్శరెడ్డిలు దర్శించుకుని అర్చకులు వేద మంత్రాలు వల్లిస్తుండగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్పొరేటర్ దంపతులను అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అర్చకులు ఆదర్శరెడ్డి, సింధు ఆదర్శరెడ్డిలకు తీర్థ ప్రసాదాలు అందచేసి ఆశీర్వచనాలు చేశారు.

పంచాయతీ పాలక వర్గానికి ఘనంగా సన్మానం

ప్రాథమిక పాఠశాలలో లైబ్రరీని ప్రారంభిస్తున్న సర్పంచ్ శ్రీనివాసరావు

సిర్గాపూర్, డిసెంబరు 30, ప్రభాతవార్త: సిర్గాపూర్ గ్రామ సర్పంచ్ శ్రీనివాసరావు, ఉప సర్పంచ్ భిక్షపతి, వార్డు సభ్యులను శ్రీవేద స్కూల్, సిసిఎస్ స్కూల్, వివేకానంద స్కూల్‌లు, యాదవ సంఘం బాధ్యులు మంగళవారం ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటు చేసిన లైబ్రరీని సర్పంచ్ ప్రారంభించారు. కార్యక్రమంలో తండా సర్పంచ్ బాబునాయక్,కళ్యాణ్‌రావుపటేల్, వార్డుసభ్యులు రాజునాయక్, లక్ష్మీ లింగం, రాజుగౌడ్, అబ్దుల్‌హుస్సేన్, మండల ఉపాధ్యక్షులు రామచందర్, కృష్ణ, జమీల్, మసీం, అజీమ్, అలీమ్, నర్సింలు యాదవ్, నవీన్‌యాదవ్, మల్లేష్‌యాదవ్, పాండు యాదవ్, సంతోస్ పటేల్, నర్సా గౌడ్, చాకలి సాయిలు, పోచగౌడ్, ఇస్మాయిల్ పాల్గొన్నారు.

కాలనీ సమస్యల పరిష్కారానికి చర్యలు : కార్పొరేటర్

బస్తీదర్శన్‌లో ప్రజాసమస్యలు తెలుసుకుంటున్న కార్పొరేటర్ పుష్పనగేష్

రామచంద్రాపురం, డిసెంబరు 30, ప్రభాతవార్త: రామచంద్రాపురం డివిజన్ పరిధిలోని ఓల్డ్ రామచంద్రాపురంలోని 1వ బ్లాక్‌లో మంగళవారం నిర్వహించిన బస్తీదర్శన్‌లో కార్పొరేటర్, జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ సభ్యులు బూరుగడ్డ పుష్పనగేష్ అధికారులతో కలిసి పాల్గొని ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యుత్ స్థంభాలు, మ్యాన్ హోల్స్ కావాలని ప్రజలు వినతి చేశారని, పారిశుధ్య కార్మికులు విధులకు సక్రమంగా హాజరుకావడంలేదని కాలవాసులు పేర్కొన్నారన్నారు. కాలనీలో నెలకొన్న సమస్యలన్నింటిని పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని కాలనీవాసులకు భరోసా ఇచ్చామన్నారు. కార్యక్రమంలో నాయకులు, అధికారులు మల్లేష్, సంతోష్ గౌడ్, నవీన్‌గౌడ్, చిగురు శ్రీను, కిరణ్‌గౌడ్, రవి గౌడ్, మహిపాల్‌గౌడ్, రాజు గౌడ్, రమేష్,, మల్లేష్, బైకన్ నవీన్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

రాయసముద్రం చెరువులోకి 75 వేల చేపపిల్లలు...

రామచంద్రాపురం, డిసెంబరు 30, ప్రభాతవార్త: రామచంద్రాపురం డివిజన్ పరిధిలోని ఓల్డ్‌రామచంద్రాపురంలోని రాయసముద్రం చెరువులోకి మంగళవారం కార్పొరేటర్, జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ సభ్యులు బూరుగడ్డ పుష్పనగేష్ మత్స్యకారులు, ఫిషరీస్ శాఖ అధికారులు, నాయకులతో కలిసి 75 వేల చేపపిల్లలను వదిలారు. చేపలు పెద్దాయ్యాక మత్స్యకారులు పట్టుకుని ఉపాధి పొందాలని సూచించారు. కార్యక్రమంలో అధికారులు, మత్స్యకారులు, నాయకులు పాల్గొన్నారు.

కొల్లూరు పిఎస్‌ను ఆర్‌సిపురం డివిజన్‌లో ఉంచాలి -ఎమ్మెల్సీ చిన్నమైల్ అంజిరెడ్డి

రామచంద్రాపురం, డిసెంబరు 30, ప్రభాతవార్త: కొత్తగా ఏర్పాటుచేసిన సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని సంగారెడ్డిజిల్లా కొల్లూరు పోలీసు ఠాణాను రామచంద్రాపురం ఏసిపి డివిజన్‌లోనే కొనసాగించాలని ఎమ్మెల్సీ చిన్నమైల్ అంజిరెడ్డి డిమాండ్‌చేశారు. జిల్లాపరిధిలోని పటాన్‌చెరు, అమీన్‌పూర్‌లను సైబరాబాద్‌లో కలపడం జరిగిందని,నూతనంగా విలీనం అయిన పటాన్‌చెరు, అమీన్‌పూర్‌లను మియాపూర్ ఏసిపి పరిధిలోకి తీసుకురాగా కొల్లూరు పిఎస్‌ను నార్సింగ్‌లో కలపడంతో ప్రజలు ఇబ్బందు లకు గురవుతారన్నారు. పటాన్‌చెరు నియోజకవర్గంలోని పటాన్‌చెరు, అమీన్‌పూర్, రామచంద్రాపురం, కొల్లూరు పోలీసు ఠాణాలను కలిపి ఏసిపి డివిజన్‌గా ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రభుత్వం ప్రజల సంక్షేమాన్ని, దృష్టిలో పెట్టుకుని పునరాలోచించాలని ఎమ్మెల్సీ అంజిరెడ్డి సూచించారు.

ప్రమాదకర యుటర్న్‌లు..పెరుగుతున్న రోడ్డు ప్రమాదాలు

యుటర్న్‌ల మార్పు, స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలని అధికారులకు వినతి



మున్సిపల్ కమిషనర్‌కు వినతిపత్రం అందిస్తున్న దృశ్యం

గుమ్మడిదల డిసెంబరు 30 ప్రభాతవార్త

గుమ్మడిదల మున్సిపల్ పరిధిలో రోడ్లపై వాహనాల అతివేగం కారణంగా తరచూ ప్రమాదాలు చోటుచేసుకుంటుండటంతో ప్రజలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా మున్సిపల్ పరిధిలోని కొన్ని ప్రమాదకరమైన యుటర్న్‌ల వద్ద పాదచారులు, పాఠశాల పిల్లలు, వృద్ధులు, ద్విచక్ర వాహన దారులు తీవ్ర ప్రమాదాలకు గురవుతున్న పరిస్థితి నెలకొంది. ఈ నేపథ్యంలో ప్రజా భద్రత దృష్ట్యా ప్రమాదకరమైన యుటర్న్‌లను తొలగించి లేదా సురక్షి తమైన ప్రదేశాలకు మార్చడంతో పాటు, అవసరమైన చోట స్పీడ్ బ్రేకర్లు, రంబుల్ స్ట్రిప్‌లు ఏర్పాటు చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ తులసిదాసు,మాజీ వార్డ్ మెంబర్ ఆకుల ఆంజనేయులు, మాట్లాడుతూ గుమ్మడిదల గ్రామస్తుల తరపున ప్రజా భద్రతను దృష్టిలో ఉంచుకొని సంబంధిత అధికారులు ప్రమా దాల నివారణకు దృష్టి సాధించాలని అన్నారు. గుమ్మడిదల మున్సిపల్ పరిధిలో ముఖ్యంగా గుమ్మడిదల మున్సిపల్ కార్యాలయం సమీపంలో, మసీదు వద్ద రాంనగర్ రోడ్డు వైపు ఉన్న యుటర్న్, అలాగే దోమడుగు మలుపు వద్ద ఉన్న యుటర్న్ ప్రాంతాల్లో వాహనాలు అధిక వేగంతో ప్రయాణించడంతో ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయని వారు పేర్కొన్నారు. యుటర్న్‌ల వద్ద సరైన దృశ్య పరిధి(విజిబిలిటీ) లేకపోవడం, రోడ్డు వెడల్పు తక్కువగా ఉండటం, హెచ్చరిక బోర్డులు లేకపోవడం వంటి కారణాలవల్ల తరచూ ప్రమాదాలు సంభవిస్తున్నాయని ముఖ్యంగా పాఠశాలలకువెళ్లే పిల్లలు, మసీదుకు వెళ్లే భక్తులు, రోజువారీ పనులకు వెళ్లే ప్రజలు ఈ ప్రాంతాల్లో రోడ్డు దాటాలంటే భయాందోళనకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అందువల్ల, ఈ ప్రమాదకరమైన యుటర్న్‌లను సాంకేతికంగా అనుకూలమైన సురక్షి తమైన ప్రదేశా లకు మార్చాలని గ్రామస్తులు కోరుతున్నారు. రోడ్డు భద్రత నిబంధనల ప్రకారం వాహనాల వేగాన్ని నియంత్రించేందుకు అవసరమైనచోట స్పీడ్ బ్రేకర్లు, రంబుల్ స్ట్రిప్‌లు ఏర్పాటుచేయాలని, అలాగే స్కూల్ జోన్, హాస్పిటల్ జోన్, ప్రమాదాలకు గురయ్యే జోన్‌లలో స్పష్టమైన హెచ్చరిక బోర్డులు, స్పీడ్ లిమిట్ సైన్ బోర్డులు, డైరెక్షన్ బోర్డులు ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేస్తున్నారు.దోమడుగు గ్రామ పరిధిలోని ప్రమాదకరమైన టర్నింగ్ రోడ్డును పూర్తిగా క్లియర్ చేసి రోడ్డు విస్తరణ, మెరుగుదల చేపట్టాలనీ కోరారు.రోడ్డు పక్కన ఉన్న అడ్డంకులను తొలగించి, రోడ్డు మార్కింగ్‌లు వేయడం ద్వారా ప్రమాదాలను చాలా వరకు తగ్గించవచ్చని వారు సూచించారు.ఈ సమస్యపై తక్షణమే స్పందించి ప్రజల ప్రాణాలకు భద్రత కల్పించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో చిమ్ముల మహిపాల్ రెడ్డి, కావలి

మౌలిక అంశాలపై పట్టు.. ఉద్యోగానికి తొలి మెట్టు

గూగుల్ ఇంజనీర్ రోహిత్ కీర్తాంకర్

పటాన్‌చెరు, డిసెంబరు 30, ప్రభాతవార్త : సాంకేతిక ఇంటర్వ్యూలలో విజయం సాధించడానికి డేటా నిర్మాణాల పనితీరుపై అవగాహనతో పాటు మౌలిక అంశాలపై పట్టు తప్పనిసరని గూగుల్ ఏడీఎస్ సొల్యూషన్స్ ఇంజనీర్ కీర్తాంకర్ స్పష్టీకరించారు. హైదరాబాదులోని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో గూగుల్ స్పీకర్ సెషన్: జాబితా, మ్యాప్, వీ(1) మ్యాజిక్ అనే అంశంపై మంగళవారం ఆయన ఆతిథ్య ఉపన్యాసం చేశారు. గీతంలోని గూగుల్ డెవలపర్ గ్రూప్ ఆన్ క్యాంపస్ (జీడీజీసీ) నిర్వహించిన ఈ కార్యక్రమంలో రోహిత్ పనితీరు ఆధారిత ఇంజనీరింగ్, డేటా నిర్మాణాలపై లోతైన అవగాహన కల్పించారు. సమయం, స్థల సంక్లిష్టత, సేకరణల ప్రాముఖ్యత, సరైన పని తీరును సాధించడానికి జాబితాలు, మ్యాపులు, సెట్ల ప్రభావవంతమైన ఉపయోగంపై రోహిత్ ప్రధానంగా దృష్టి సారించారు. బిగ్‌ఓ సంజ్ఞామనం యొక్క ప్రాముఖ్యతను వివరిస్తూ, స్కేలబుల్ అప్లికేషన్లను నిర్మించడానికి మౌలిక అంశాలపై పట్టు సాధించాలన్నారు. ఆచరణాత్మక ఇంటర్వ్యూ వ్యూహాలను పంచుకున్నారు. విద్యార్థులు ప్రాథమిక పరిష్కారాలతో ప్రారంభించి, క్రమంగా వాటిని మెరుగుపరచాలని, ఆలోచనా ప్రక్రియను స్పష్టంగా తెలియజేయాలని ప్రోత్సహించారు. ఇంటర్వ్యూ కోసం సన్నద్ధత, ప్లాట్ ఫామ్ ఆధారిత అభ్యాసం, వైఫల్యాల నుంచి నేర్చుకోవడంపై విద్యార్థులకు రోహిత్ మార్గదర్శనం చేశారు. జీడీజీసీ అధ్యక్షురాలు ఆశ్వికా ఖురానా, అతిథిని పరిచయం చేసి, ఇతర బృంద సభ్యుల సహకారంతో ఈ కార్యక్రమాన్ని సమన్వయం చేశారు.

భక్తులకు పండ్ల పంపిణీ

హుస్నాబాద్ టౌన్, డిసెంబరు 30, ప్రభాతవార్త : ముక్కోటి ఏకాదశిని పురస్కరించుకుని హుస్నాబాద్ పట్టణంలోని వెంకటేశ్వర స్వామి ఆలయం ఆవరణలో వాసవి క్లబ్ హుస్నాబాద్ గ్రేటర్ ఆధ్వర్యంలో మంగళవారం భక్తులకు అరటి పండ్ల వితరణ కార్యక్రమం జరిగింది. సేవా కార్యక్రమాల్లో భాగంగా భక్తులకు పండ్ల వితరణ చేసినట్లు క్లబ్ నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షుడు తణుకు ఆంజనేయులు, వాసవి క్లబ్ అధ్యక్షులు వనపర్తి వంశీ, ప్రధాన కార్యదర్శి కంభంపాటి సందీప్, కోశాధికారి గౌరిశెట్టి రవితేజ, ఆర్యవైశ్య సంఘం నాయకులు తేరాల మారుతి, నీరుమల్ల రవీందర్, నూకల కైలాసం, నార్ల విజయలక్ష్మీ తదితరులు ఉన్నారు.

హెడ్ కానిస్టేబుల్‌కు ఘన నివాళి

చేర్యాల, డిసెంబరు 30, ప్రభాతవార్త : చేర్యాల పోలీస్ స్టేషన్‌లో హెడ్ కానిస్టేబుల్‌గా విధులు నిర్వహించిన నరేందర్ ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురై తీవ్ర గాయాలు కాగా కుటుంబ సభ్యులు మెరుగైన చికిత్స నిమిత్తం హైదరాబాద్‌లోని ఒక ప్రయివేట్ ఆసుపత్రికి తరలించిన విషయం తెలిసిందే. అయితే చికిత్స పొందుతూ రవిందర్ సోమవారం రోజున మృతి చెందిన విషయం తెలుసుకున్న చేర్యాల సర్కిల్ ఇన్స్‌పెక్టర్ శ్రీనివాస్ మంగళవారం రోజున సర్కిల్ పరిధిలోని ఎస్ఐలతో కలిసి వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. నివాళి అర్పించిన వారిలో చేర్యాల నవీన్, కొమురవెల్లి ఎస్ఐ తోట మహేష్, చేర్యాల ఏఎస్ఐ నవీన్‌తో పాటు తదితరులు ఉన్నారు.

ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు : ట్రాఫిక్ ఎస్ఐ

హుస్నాబాద్ రూరల్, డిసెంబరు 30, ప్రభాతవార్త : డ్రైవర్లూ యూనిఫాం లేని పోలీసులే అని ట్రాఫిక్ ఎస్ఐ డి శ్రీనివాస్ అన్నారు. మంగళవారం పోలీస్ స్టేషన్‌లో డ్రైవర్లకు ట్రాఫిక్ నిబంధనలపై ఎస్ఐ పాకాల లక్ష్మారెడ్డితో కలిసి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బస్సులు, వ్యాన్‌లు, కార్లు, ఆటోలు నడిపే డ్రైవర్లతోపాటు ద్విచక్ర వాహన దారులు కచ్చితంగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, నిబందనలు ఉల్లంగించే వారు ఎంతటివారైన చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. హుస్నాబాద్‌లో ఇక నుండి 24 గంటలు ట్రాఫిక్ పోలీసులు విధులు నిర్వహించనున్నారని, డ్రైవర్లు 24గంటలు రోడ్లపైనే ఉంటారని అనుమానస్పద స్థితిలో ఎవరు కనబడినా వెంటనే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. అంతే కాకుండా ప్రతీ డ్రైవర్ యూనిఫాం దరించాలని, రాంగ్ సైడ్ పార్కింగ్ చేయకూడదని, వాహణ దారులు రాష్ డ్రైవింగ్ చేసినా, మైనర్లకు వాహనాలు ఇవ్వకూడదన్నారు. ఒక వేళ మైనర్లకు వాహణాలు ఇస్తే ఏదైనా అవాంచనీయ సంఘటన జరిగితే వాహణదారులతో పాటు వారి తల్లితండ్రులకు శిక్షపడుతుందని సూచించారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ సిబ్బంది దూద్య నాయక్, మొగిలినియక్, రాంప్రసాద్‌తో పాటు తదితరులు ఉన్నారు.

డ్రైవర్లకు అవగాహన కల్పిస్తున్న పోలీసులు

వాల్ పోస్టర్ ఆవిష్కరిస్తున్న ఎబివిపి నాయకులు

ఎబివిపి రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలి

రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కంసాని రాకేష్

హుస్నాబాద్ రూరల్, డిసెంబరు 30, ప్రభాతవార్త : అఖిల భారతీయ విద్యార్థి పరిషత్(ఏబీవీపీ) 44వ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కంసాని రాకేష్ అన్నారు. మంగళవారం పట్టణంలోని మోడల్‌స్కూల్‌లో ఇందుకు సంబందించిన వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ జనవరి 3,4,5వ తేదీలలో హైదరాబాద్‌లోని శంషాబాద్‌లో రాష్ట్ర మహాసభలని ఘనంగా నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ సందర్భంగా రాకేష్ మాట్లాడుతూ నిర్వహించే మహాసభలో తెలంగాణ రాష్ట్ర నలుమూలల నుండి విద్యార్థి ప్రతినిధులు పాల్గొని రాష్ట్ర స్థితి గతులు, సంక్షేమ హాస్టల్ల పరిస్థితులు, విద్యారంగ సమస్యలతో పాటు పలు అంశాలపై చర్చిస్తూ తీర్మానం చేయడంతో పాటు రాష్ట్రంలో జాతీయ విద్యా విధానం అమలుకై కృషి చేస్తున్నామని అన్నారు. ఈ మహాసభలో వివిధ ప్రాంతాల నుండి వచ్చే విద్యార్థులతో రాబోవు సంవత్సరపు కార్యక్రమాల గురించి తీర్మానాలు ప్రవేశపెట్టడం ఆమోదించడంలాంటి చర్చలు చేయడం జరుగుతుందని అన్నారు. రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నగర సంయుక్త కార్యదర్శి అంజి, కళశాల కార్యదర్శి నిఖిల్, వర్షిత్, సుమంత్ సూచిత్ర, దీపిక, తదితర విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రజలు పోలీసుల సూచనలు పాటించాలి

కల్హేర్, డిసెంబరు 30, ప్రభాతవార్త: నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని డిసెంబరు 31న రాత్రికి జరుపుకునే వేడుకల్లో ప్రజలు పోలీసులు సూచించిన నబంధనలు విధిగా పాటిస్తూ వేడుకలు జరుపుకోవాలని కల్హేర్ ఎస్ఐ సూచించారు. నూతన సంవత్సరం వేడుకలన తమ తమ ఇండ్లలో కుటుంబ సభ్యులతో కలిసి ఆనందోత్సవాలతో జరుపుకోవాలన్నారు. రోడ్లపై కేక్ కటింగ్‌లు, పటాసులు పేల్చడం, డీజేలు పెట్టి డాన్సులు చేయడం మద్యం మత్తులో వాహనాలను తోలితే చర్యలు తప్పవని హెచ్చరించారు. మహిళల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించవద్దని, ర్యాష్ డ్రైవింగ్ వద్దని, బైక్ రేసింగ్‌లు చేయకూడదని,సైలెన్సర్‌రుల లేకుండా వాహనాలతో రోడ్లపైకివస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. మద్యం దుకాణాలను నిర్ణీత సమయంలో మూసేసుకోవాలని సూచించారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించవద్దన్నారు.

నూతన సంవత్సర వేడుకలు ప్రశాంతంగా జరుపుకోవాలి : ఎస్ఐ

పాపన్నపేట, డిసెంబరు 30, ప్రభాతవార్త : నూతన సంవత్సర వేడుకలు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని ఎస్ఐ శ్రీనివాస్‌గౌడ్ సూచించారు, ఎవరైనా తాగి వాహనాలు నడిపితే కేసులు నమోదు చేస్తామని హెచ్చరిం చారు. కేసుల్లో ఇరుక్కున్న యువత భవిష్యత్తు నాశనమయ్యే అవకాశం ఉందని, దీన్ని దృష్టిలో పెట్టుకొని ఎవరైనా డ్రంక్ అండ్ డ్రైవ్‌కు పాల్పడవద్దని ఆయన సూచించారు. డిసెంబర్ 31, జనవరి 1ని ప్రశాంతంగా జరుపుకోవాలని సూచించారు.

వైభవంగా వైకుంఠ ఏకాదశి...

పాపన్నపేట, డిసెంబరు 30, ప్రభాతవార్త : వైకుంఠ (ముక్కోటి) ఏకాదశిని పురస్కరించుకుని మంగళవారం మండలంలోని పద్మనాభ,రామాలయం, వేంకటేశ్వరస్వామి ఆలయాలను ప్రత్యేకంగా అలంకరించి వేడుకలు నిర్వహించారు. వైకుంఠవాసుడికి, అమ్మవార్లదేవతలకు పంచామృతాభిషేకం నిర్వహించి, గణపతి పూజ, పుణ్యవచనం, తదితర పూజలు చేపట్టారు.ఉత్తర ద్వారం దర్శనం కల్పించారు.అనంతరం మండల కేంద్రమైన పాపన్న పేట లో లింగంపేట పావనినరేంద్ గౌడ్ దంపతులు శ్రీనివాస కళ్యాణం నిర్వహించారు.ఈ సందర్భంగా మహిళలు తండోపతండాలుగా తరలివచ్చి కళ్యాణం లో పాల్గొని. ఉత్తర ద్వారా దర్శనం చేసుకొని తరించిపోయారు. పండితులు విశ్వనాథ శర్మ భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. నాయకులు, గ్రామస్థులు వెంకటేశం, ప్రవీణ్ , శివ కుమార్, కిష్టయ్య, సంగమేశ్వర్, వెంకన్న,తదితరులున్నారు.

శ్రీవెంకటేశ్వర ఆలయాన్ని దర్శించుకున్న భక్తులు

కంది, డిసెంబరు 30, ప్రభాతవార్త: మండల కేంద్రంలోని శ్రీ దేవి భూదేవి సమేతంగా కొలువున్న శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయాన్ని మంగళవారం వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని భక్తులు పెద్ద సంఖ్యలో చేరుకుని దైవ దర్శనం చేసుకున్నారు. కంది గ్రామానికి చెందిన ఎఐఎవైఎస్ జిల్లా కార్యదర్శి ఈదులకంటి ప్రసాద్ తన కుటుంబ సభ్యులతో కలిసి ఆలయానికి చేరుకుని దైవదర్శనం చేసుకున్నారు. కార్యక్రమంలో ఆలయ అర్చకులు హరీష్‌పంతులు, చంద్రశేఖర్, చరణ్, తనుష్, సుధాకర్, భక్తులు పాల్గొన్నారు.

ఘనంగా ముక్కోటి ఏకాదశి వేడుకలు

గజ్వేల్‌లో ఉత్తర ద్వార దర్శనానికి బారులుతీరిన భక్తులు

గజ్వేల్, డిసెంబరు 30 (ప్రభాతవార్త): ముక్కోటి ఏకాదశి సందర్భంగా గజ్వేల్ పట్టణంలోని శ్రీలక్ష్మీ వెంకటేశ్వరస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు స్వామివారిని ఉత్తర ద్వారం గుండా దర్శనం చేసుకున్నారు. ఉదయం నుంచే పెద్ద సంఖ్యలో ఆలయానికి చేరుకున్న భక్తుల సౌకర్యార్థం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్ని ఏర్పాట్లు చేశారు. గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ మాజీ చైర్మన్లు ఎన్‌సి.రాజమౌళి, గాడిపల్లి భాస్కర్, గజ్వేల్ సిఐ రవికుమార్, ట్రాఫిక్ సిఐ మురళితో పాటు గజ్వేల్-ప్రజ్ఞాపూర్ ప్రముఖులు స్వామివారిని దర్శించుకొని మాట్లాడుతూ శ్రీ వెంకటేశ్వరస్వామి అనుగ్రహంతో అందరూ బాగుండాలని, స్వామివారిని దర్శించుకుంటే కోరిన కోర్కెలు నెరవేరుతాయని భక్తుల విశ్వాసమని అన్నారు. ప్రతి ఒక్కరూ దైవ భక్తి కలిగిఉండాలని, దైవ నామస్మరణతోనే మానవ జీవితానికి ముక్తికలుగుతుందన్నారు. కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు శేషం శ్రీనివాసచార్యులు, ఆలయ కమిటీ చైర్మన్ కైలాస లక్ష్మణ్, మాజీ కౌన్సిలర్ సుభాష్‌చంద్రబోస్ పాల్గొన్నారు.

నాచగిరి క్షేత్రంలో...

వర్గల్, డిసెంబరు 30 (ప్రభాతవార్త): మండల పరిధిలోని నాచగిరి శ్రీలక్ష్మీనృసింహస్వామి క్షేత్రంలో మంగళవారం ముక్కోటి ఏకాదశి పర్వదినాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీలక్ష్మీ నృసింహస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించగా భక్తులు పెద్దసంఖ్యలో హాజరై ఉత్తర ద్వారం ద్వారా స్వామివారిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు.

ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వాహణాధికారి విజయరామారావు, ఆలయ చైర్మన్ రవీందర్ గుప్తా, పాలకమండలి సభ్యులు గాలి కిష్టయ్య, చంద నాగరాజు, కొత్తపల్లి శ్రీనివాస్, రుద్ర శ్రీహరి, ఉష రాజశేఖరశర్మ, కర్రె పద్మవెంకటేశం, నాయకం శ్రీనివాస్, నాచారం గ్రామ సర్పంచ్ సారిక యాదగిరి, ఉపసర్పంచ్ వినయ్, భక్తులు పాల్గొన్నారు.



సర్పంచ్ చంద్రం కృష్ణాగౌడ్‌ను సన్మానించిన ఆలయ కమిటీ సభ్యులు

భక్తులతో కిటకిటలాడిన వెంకటేశ్వరస్వామి ఆలయం

కౌడిపల్లి, డిసెంబర్ 30, ప్రభాతవార్త: వెల్మకన్నె గ్రామంలో శ్రీరాయగిరి వెంకటేశ్వరస్వామి ఆలయం వైకుంఠ ఏకాదశి పర్వదిన సందర్భంగా మంగళవారం భక్తులతో పొటెత్తింది. ఆలయానికి భక్తుల పెద్ద సంఖ్యలో హాజరై ఉత్తరద్వారంలో వెళ్లి స్వామివారిని దర్శించుకోని ప్రత్యేక పూజలు జరిపించారు. కాగా నూతనంగా ఎన్నికైన సర్పంచులు తరలివచ్చి శ్రీవెంకటేశ్వర స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించగా, వారిని ఆలయ కమిటీ సభ్యులు పూలమాలలు వేసి శాలువాలతో ఘనంగా సన్మానించారు.

ఆలయానికి విచ్చేసిన ప్రముఖులు

వైకుంఠ ఏకాదశి సందర్భంగా వెల్మకన్నె గ్రామంలోగల శ్రీవెంకటేశ్వర స్వామి ఆలయానికి పలువురు ప్రముఖులు సందర్శించి స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. జిల్లా గ్రంథాలయ చైర్మన్ చిలుముల సుహాసినిరెడ్డి, నర్సాపూర్ మున్సిపాల్ మాజీ చైర్మన్ దుర్గప్పగారి ఆశోక్‌గౌడ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ అనసూయ ఆశోక్‌గౌడ్, కౌన్సిలర్‌బుచ్చేశ్‌యాదవ్, మాజీ సర్పంచుల ఫోరమ్ మండల అధ్యక్షుడు చిలుముల వెంకటేశ్వర్లురెడ్డి, బిజేపి జిల్లా ఉపాధ్యక్షుడు ఖాజీపేట రాజేందర్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పట్లోరి శ్రీనివాస్‌రావు, మాజీ వైస్ ఎంపిపి బోడ్ల నవీన్‌గుప్త, ఆర్యవైశ్య సంఘం జిల్లా కార్యవర్గ సభ్యులు కౌడ శ్రీనివాస్‌గుప్త, కుర్మ సంఘం జిల్లా నాయకులు కుర్మ లక్ష్మణ్‌యాదవ్, ముదిరాజ్ సంఘం జిల్లా నాయకులు మటూరి శాకయ్య, మండల అధ్యక్షులు మల్లేశం, పలువురు వ్యాపారస్థులు తరలివచ్చారు. కాగా ఆలయం వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎస్సై మురళి, సిబ్బందితో గట్టిబందోబస్తీని ఏర్పాటు చేశారు. భక్తులకు ఆలయ కమిటీ సభ్యులు తీర్థప్రసాదాలను అందించారు.